వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 21, మే 2024 | 16 పేజీలు

# ఏసీబీ వలలో కమలాపూర్ తహసీల్దార్





**హన్మకొండ ప్రభాత వార్త:** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల తహశీల్దార్ మాధవి, ధరణి పోర్టల్ ఆపరేటర్ రాకేష్ 5000 రూపాయలు రైతు నుండి తీసు కుంటుండగా ఏసిబికి చిక్కారు. వరంగల్

2 పేజీలో



వివరాలు 2 లో..

# నకిలీతో బెంబేలు

- అనుమతిలేని బీటీ-3 విత్తనాలను రైతులకు అంటగడుతున్న వ్యాపారులు
- గ్రామీణ ప్రాంతాల్లోని దుకాణాలనే టార్గెట్ చేసుకుని విక్రయాలు
- రబీ సీజన్‌లో నష్టపోయిన అన్నదాతలు
- ఏటా రైతన్నకు శరగోపం
- ప్రచారం లేదు.. తనిఖీల్లేవ్
- అవగాహన చర్యలు శూన్యం
- కొరవడుతున్న అధికారుల నిఘా
- టాస్క్‌ఫోర్స్ కమిటీ జాడేదీ..?
- ఖరీఫ్‌లోనైనా అరికడతారా..?

**జిల్లాలో కల్తీ విత్తన దందా**

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతులకు నకిలీ విత్తనాలు బెంబేలెత్తి స్తున్నాయి. సరైన అవగాహన లేకపోయినా కమీషన్లపై ఆశతో కొందరు విత్తన వ్యాపారులు, ఏజెంట్లు రైతులకు నాసి రకం విత్తనాలు అంటగడుతున్నారు. దీంతో శ్రమకు తగిన ఫలితం రాకా రైతులు నష్టపోతున్నారు. జిల్లాలో అనధికారిక గోడౌన్లలో కల్తీ విత్తన దందా సాగు తుందన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే జిల్లా వ్యవసాయ శాఖలోని కొందరి వ్యక్తుల సంపూర్ణ సహకారంతోనే నిషేధిత మందులు, విత్తనాల అమ్మకాల సాగు తున్నాయని విమర్శలు వ్యక్తమ వుతున్నాయి.

**పత్తిపై ఆసక్తి..**

జిల్లాలో వరి పంట తర్వాత పత్తిసాగుపై రైతులు ఎక్కువ ఆసక్తి చూపు తున్నారు. ఈ సారి విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలుపు తున్నారు. గత ఏడాది పత్తికి మంచి ధర

# అకాల వర్షాలతో ఆగమవుతున్న రైతన్న





## తడిచి ముద్దయిన ధాన్యం

9 పేజీలో

**నర్సంపేట, ప్రభాతవార్త** ఆరు కాలం కష్టపడి పంట పండించిన రైతన్నకు ప్రతి సంవత్సరం అకాల వర్షాలు వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి డివిజన్‌లోని వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇంత కాలం ప్రకృతి వైపరిత్యాన్ని తట్టుకొని పంట చేతికచ్చే సమయంలో ఈదురు గాలులు అకాల వర్షాలు, వరి ధాన్యం నష్టానికి గురైంది. డివిజన్‌లోని పాఖాల రంగాయచెరువు మాదన్నపేట చెరువులతో పాటు పలు గ్రామాలలో చెరువుల క్రింద రబి సీజన్‌లో అధికారులు నిర్ణయించిన తైబంది ప్రకారం వరి నాట్లు వేశారు. ఈ సంవత్సరం ఖరీఫ్ ఆగస్టులో ముఖం చాటేసిన వర్షాలు తొమ్మిది నెలలుగా చుక్క వర్షం కురువకపోవడంతో భూగర్భజలాలు అడుగంటిపోయి రబి వరిపంట చేతికి రాని పరిస్థితి నెలకొనడంతో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వరి పంటను రక్షించాలనే రైతుల కోరిక మేరకు దేవాదాయ ప్రాజెక్టు నుండి రంగాయ చెరువుకు నీటిని రప్పించి అక్కడి నుంచి కాల్వల ద్వారా మాదన్నపేట చెరువులోకి సాగునీటిని రప్పించారు. మాదన్నపేట చెరువులో సైతం నీరు తూముల నుంచి రాని పరిస్థితి ఏర్పడటంతో కరెంటు మోటర్లు తెప్పించి చెరువు మధ్యలో



# ఓరుగల్లులో క్రికెట్ స్టేడియం

9లో

- నిర్మాణంపై అపెక్స్ కమిటీలో చర్చిస్తాం
- వరంగల్‌లో రంజీ మ్యాచ్‌లు నిర్వహిస్తాం
- ప్రతీ జిల్లాలో ఒక స్టేడియం నిర్మిస్తాం
- త్వరలో రాష్ట్రస్థాయి టీ-20 టోర్నీ
- రాష్ట్ర వ్యాప్తంగా 29 కేంద్రాల్లో క్రికెట్ సమ్మర్ క్యాంపులు
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :** అంత ర్జాతీయ క్రీడాకారులకు నిలయమైన ఓరు గల్లులో అధునిక అంగులతో త్వరలో కొత్త క్రికెట్ స్టేడియాన్ని నిర్మి స్తామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్‌రావు హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 29 కేంద్రాల్లో హెచ్‌సీఏ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న వేసవి క్రికెట్ శిక్షణ



# నకిలీతో బెంబేలు

**మొదటి పేజి తరువాయి :**

**పత్తిపై ఆసక్తి..**

జిల్లాలో వరి పంట తర్వాత పత్తిసాగుపై రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఈ సారి విస్తీర్ణం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. గత ఏడాది పత్తికి మంచి ధర లభించడం, చివరి వరకు మద్దతు ధర ఉండడటంతో రైతులు ఈ ఏడాది పత్తి సాగుపై ఆసక్తి చూపేందుకు ఆస్కారం ఉందని అంటున్నారు. దాదాపు జిల్లాలో 1,22,358 ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఈక్రమంలో జిల్లా 3.60 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం ముందని అధికారులు చెబుతున్నారు.

**ఇతర సరుకుల మాటున జిల్లాకు..**

నకిలీ విత్తనాల తరలింపులో కేటుగాళ్లు కొత్త పంథా అవలంబిస్తున్నారు. ఎవరికి అనుమానం రాకుండా వాహనాల్లో తరలిస్తున్నారు. నిత్యావసర సరుకులు, వడ్ల బస్తాల, ఉల్లిగడ్డలు, చిప్స్ ప్యాకెట్ల మాటున ఉంచి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. విత్తనాలు తరలించే వాహనం ముందు కారు ఎస్కార్ట్ వెళ్తుంది. ఎక్కడైనా పోలీసులు తనిఖీలు చేస్తున్నట్లు కనిపిస్తే వెంటనే విత్తన వాహనాన్ని వెనక్కి పంపి మరో దారిగుండా తరలిస్తున్న ప్రచారం జరుగుతోంది. అలాగే అనుమతి లేని బీటీ పత్తి విత్తనాలను జిల్లాకు అనుకుని ఉన్న మహారాష్ట్ర, ఆంధ్ర ప్రాంతంలోని కొన్ని జిల్లాలతో పాటు తెలంగాణలోని వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం తదితర జిల్లాల నుంచి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్‌లోకి వస్తున్న విత్తనాల్లో ఏవి అసలో..ఏవి నకిలిలో పోల్చుకోలేక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు.

**ఉద్దెరకు అంటగడుతూ..**

విత్తనాలపై పెద్దగా అవగాహన లేకపోవడంతో..పైగా ఉద్దెరకు విత్తనాలు ఇస్తుండడంతో రైతులు వాటిని తీసుకుంటున్నారు. ఈ నకిలీ విత్తనాల వ్యాపారం గ్రామీణ ప్రాంతల్లో ఉన్న దుకాణాల్లోనే టార్గెట్ చేసుకుని విక్రయిస్తున్నారు. ఈనెల చివరి వారంలో నుంచి పత్తి విత్తనాలను కొనుగోలు చేసే అవకాశం ఉన్నందున అధికారులు నకిలీ విత్తనాలను అరికట్టాలని రైతులు వేడుకొంటున్నారు.

**అవగాహన చర్యలు శూన్యం..**

జిల్లాలో గ్రామస్థాయిలో రైతు వేదికలు మొదలు జిల్లా కేంద్రం వరకు వివిధ హోదాల్లో వందల మంది వ్యవసాయ శాఖలో పని చేస్తున్నారు. ప్రతీ వ్యవసాయ అధికారి తమ పరిధిలో ఏ రకం విత్తనాలు వాడుతున్నారు..? వాటికి లైసెన్స్ ఉందా..? గతంలో ఎక్కడైనా ఉపయోగించారా ? వాటి తాలుకు ఫలితాలు ఏంటనే అంశాలను పూర్తిగా గాలికొదిలేశారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు అవగాహన, చైతన్యం కల్పించడంలో వారు విఫలమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో రైతులు నకిలీ విత్తనాల బారిన పడి నష్టపోతున్నారు.

**పర్యవేక్షణ లోపం..**

పలువురు వ్యాపారులు అన్నదాతలకు కీలకమైన విత్తనదశను అభాసుపాలు చేస్తున్నారు. క్షేత్రస్థాయి అధికారుల నిర్లక్ష్యం.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వెరసి అక్రమార్కులకు కాసుల వర్షం కురుస్తోంది. రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని గతంలో నకిలీ విత్తనాలు అంటగట్టి నిలువునా ముంచిన ఘటనలు కోకొల్లలు. తక్కువ ధరకు విత్తనాలొస్తున్నాయని ఆశ చూపడం, పూత, కాత అద్భుతంగా ఉంటుందంటూ మాటలు గారడీతో మభ్యబెట్టడం పరిపాటిగా మారింది.

**టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏదీ ?**

కల్తీ విత్తన విక్రేతలు సీజన్‌కు రెండు నెలల ముందే వ్యాపారం విస్తరిస్తుంటారు. గ్రామాలు, పట్టణాల్లో నమ్మకమైన వ్యక్తుల వద్ద విత్తనాలు నిల్వచేసి చాపకింద నీరులా రైతులకు చేరవేస్తుంటారు. ఈ క్రమంలో వ్యవసాయశాఖ క్షేత్రస్థాయిలో నిఘాను ఏర్పాటు చేస్తే అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది. జిల్లాలో నేటికి టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలీస్, వ్యవసాయశాఖలు సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేసి ఈ నకిలీ దందాను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల కోలాహలం

- **పంచాయతీలు ఎన్నికల రిజర్వేషన్‌పై ఆయా పార్టీల ఎదురుచూపులు**
- **టిక్కెట్ కోసం ఎదురుచూస్తున్న ఆయా పార్టీల ఆశావాహులు**
- **అధికార విపక్ష పార్టీలలో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న నాయకులు**
- **స్థానిక ఎన్నిక రిజర్వేషన్‌పై ఉత్కంఠ**

*నల్లబెల్లి, మే 20, ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికల అనంతరం పార్లమెంట్ ఎన్నికలు ఇటీవల జరిగిన నేపథ్యంలో గత వారం రోజుల క్రితం రాష్ట్ర ఎన్నికల సంఘంతో పాటు ప్రభుత్వం పంచాయతీ ఎన్నికల ఏర్పాటుకు కసరత్తు ప్రారంభించింది. దీంతో గ్రామాలలో సర్పంచి ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది. మండల లోని మొత్తం 29 గ్రామపంచాయతీలు ఉండగా ప్రతి గ్రామ పంచాయతీలోను అధికార విపక్ష పార్టీల నాయకులు పోటాపోటీగా మేమంటే మేమంటూ పోటీకి సిద్ధపడుతున్నారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఆయా పార్టీల నాయకులు పార్టీ నుండి తప్పకుండా తనకే వస్తుందని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క రిజర్వేషన్ల ఏర్పాటుపై బాహటంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎన్నికలకు పార్టీ గుర్తులు లేనప్పటికి పార్టీ సూచించిన వ్యక్తి పోటీ చేయాల్సి ఉంటుందని తెలిసిన విషయమే. ఇదిలా ఉండగా రిజర్వేషన్లపై మండలంలోని అన్ని గ్రామాలలో ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం మాజీ సర్పంచ్‌లు తాము చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు ఇప్పటివరకు రాకపోవడంతో కొత్తగా సర్పంచ్ ఎన్నికల్లో పోటి చేసే వ్యక్తులు సైతం వెనుక ముందుకు అడుగులు వేస్తున్నారు. ఇదిలా ఉంటే కొన్ని గ్రామాల్లో ఎన్నికలు జరగకుండా గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను. సమస్యలను పరిష్కరించేందుకు ఎవరు ముందుకు వస్తారో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ప్రస్తుతం




పోటి చేసే సర్పంచి అభ్యర్థులకు గ్రామములోని సమస్యలు సవాళ్లుగా మారుతున్నాయి. ఇటీవల రాష్ట్ర ఎన్నికల సంఘం సూత్రప్రాయంగా జూన్ చివరి వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొనడంతో ప్రతి గ్రామంలోనూ సర్పంచ్ ఎన్నికల ముచ్చట్లే తప్ప మరి ఏముచ్చట వినిపించక పోవడం గమనార్హం. ప్రతి గ్రామంలోనూ ప్రతి పార్టీకి చెందిన ముగ్గురు నుండి నలుగురు వ్యక్తులు పోటీలో మేముంటాం అంటే మేముంటామని చెప్పకనే చెప్తున్నారు. దీంతో పార్టీ నుండి ఎవరికి ఈ అవకాశం లభిస్తుందని ఎదురుచూస్తున్నారు. ఎక్కువ మంది రిజర్వేషన్లపైనే ఎదురుచూపులు చూస్తున్నారు. ఏది ఏమైనప్పటికి రాష్ట్ర ఎన్నికల సంఘం రిజర్వేషన్లపై స్పష్టమైన సూచన చేసినట్లయితే ఈ ఉత్కంఠతకు తెరపడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. గత సర్పంచ్ ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుత యువత తమకు అవకాశం వస్తుందని ఉబ్బిల్లురుతూ ముందుకు వస్తున్నారు. యువతకు అవకాశం కల్పిస్తే మార్పు కోరుకున్న వాళ్లమౌతామని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇప్పటికే కొన్ని గ్రామాలలో ఆయా పార్టీల నాయకులు తమకే సర్పంచ్ అవకాశం వస్తుందని రహస్యంగా గ్రామాలలో ప్రచారం నిర్వహించుకుంటున్నట్లు తెలిసింది. మొత్తంగా జూన్ చివరి వారం వరకు అన్ని విషయాలపై వేచి చూడాల్సిందే.

# గుర్రంపోడ్ మసీద్‌కు లక్ష రూపాయల విరాళం అందజేత

*గుర్రంపోడ్, మే 20, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల కేంద్రంలోని మసీద్‌లో మౌలానా ఇంటి నిర్మాణం కోసం ఆదివారం వికెఆర్ కన్‌స్ట్రక్షన్ అధినేత కాంగ్రెస్ జిల్లా నాయకులు వెలగపూరి కరుణాకర్‌రావు లక్ష రూపాయల విరాళం చెక్కును గుర్రంపోడ్ మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా సమక్షంలో మసీద్ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటి సభ్యులు వెలగపూరి కరుణాకర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వెలగ పూరి కరుణాకర్‌రావు మాట్లాడుతూ గుర్రంపోడ్ మండల వ్యాప్తంగా సమాజ అభివృద్ధి కోసం జరుగుతున్న పనులకు సహకారం అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అక్బర్ మౌలానా, ఖాజీ సాహెబ్, మౌలానా షేక్ రిజ్వాన్, కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన కిరణ్, మాజీ సర్పంచ్‌లు రావుల పాటి భాస్కర్, విజయ్, సత్తార్, మైనార్టీ నాయకులు షేక్ ఖాసీం, ఎండి సులేమాన్, సర్వర్, ఖలీల్, నిరంజన్, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రజావాణి కార్యక్రమంలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అందజేసిన దరఖాస్తులు పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 15 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ప్రజల నుండి అందిన రదఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖలకు ఆయన ఎండార్స్మెంట్ చాశామని ఆయన పేర్కొన్నారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి వలలో కమలాపూర్ తహశీల్దార్

**మొదటి పేజి తరువాయి :**

వరంగల్ ఏసిబి డిఎస్‌పి పి. సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.... హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కన్నూరు గ్రామానికి చెందిన రైతు కాసరబోయిన గోపాల్ తన తండ్రి నుండి వారసత్వ వ్యవసాయ భూమి మూడు ఎకరాల రెండు గుంటలు తన పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఈనెల 9వ తేదిన తహశీల్దార్ మాధవి ని సంప్రదించారు. తహశీల్దార్ సూచనలతో మీ సేవలో 4830 రూపాయలు ఛలానా కట్టి దరఖాస్తు ఫారంను తహశీల్దార్ కు ఇచ్చాడు. మళ్లీ 10వ తేదిన కార్యాలయంలో సంప్రదించగా ఫైల్ ను చూడడం కూడా చేయలేదు. దీనితో తహశీల్దార్ మాధవి రైతు గోపాల్ ను ఆరువేల రూపాయలు డిమాండ్ చేసింది. 5వేల రూపాయలు తహశీల్దార్ మాధవికి 1000 రూపాయలు ధరణి పోర్టల్ ఆపరేటర్ రాకేష్ కు ఇవ్వాలని చెప్పగా ఈనెల 18వ తేదిన తహశీల్దార్ మాధవిని బాధితుడు గోపాల్ సంప్రదించగా 5000 రూపాయలకు ఒప్పుకున్నాడు. డబ్బులు ఇవ్వడం ఇష్టం లేని కాసరబోయిన గోపాల్ ఏసిబి ని ఆశ్రయించాడు. సోమవారం ఏసిపి డిఎస్‌పి పి. సాంబయ్య, ఇన్స్పెక్టర్లు రాజు, శ్యాంసుందర్ కలిసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తహశీల్దార్ ఆదేశాలతో ధరణి పోర్టల్ ఆపరేటర్ రాకేష్ 5000 రూపాయలు సదరు బాధితులు తీసుకుంటుండగా పట్టు పడడంతో తహశీల్దార్ మాధవి, ఆపరేటర్ రాకేష్ ని ఏసిబి అధికారులు అరెస్టు చేశారు. వీరిని వరంగల్ ఏసిబి స్పెషల్ కోర్టులో హజరు పరుస్తామని తెలిపారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే

## -ధర తగ్గించేందుకు మిల్లర్ల కుట్ర

*నర్సంపేట, మే 20, ప్రభాతవార్త*



తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే అని, ప్రతి మార్కెట్లో ధాన్యం కాపాడేందుకు స్టోరేజీలు నిర్మించాలని ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల తడిసిన వరి ధాన్యాన్ని ప్రతి గింజ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని, తడిసిన ధాన్యం పేరుతో ధర తగ్గించేందుకు మిల్లర్లు కుట్ర పన్నుతున్నారని ఎంసిపిఐయు జిల్లా నాయకులు కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు. నర్సంపేట పట్టణంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి చేతికి వచ్చే దశలో వరి పంట అకాల వర్షాల వల్ల తడిసిందని, ఇదే అదునుగా తీసుకున్న మిల్లర్లు తడిసిన ధాన్యం పేరుతో ధరు తగ్గించేందుకు కుట్ర పన్ను తున్నారని, ఎటువంటి కోత లేకుండా మద్దతు ధర వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఇపనపటికే తీవ్రంగా నష్టపోయారని, రైతులను మధ్య దళారుల భారి నుండి కాపాడేందుకు చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్, నెక్కొండ మండల పార్టీ నాయకులు మహమ్మద్ అలీసాబ్, విద్యార్థి సంఘం సభ్యులు అజిత్ పాల్గొన్నారు.

# దివ్యప్రబంధ పారాయణంతో కొనసాగిన ఉత్సవాలు

*గూడూరు, మే 20, ప్రభాతవార్త*


గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా తొలుత ప్రారంభించిన అధ్యయనోత్సవాలు సోమవారం నాటికి రెండవ రోజుకు చేరుకున్నాయి. అర్చకుల బృందం ఆధ్వర్యంలో ఆరోజు ఉదయం నుండి ఆలయంలో దివ్య ప్రబంధ సేవా కాలం కొనసాగించారు. సాయంత్రం విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేసారు. మూడు రోజుల పాటు నిర్వహించనున్న అధ్యయనోత్సవాలు రేపటితో ముగుస్తుండగా ఈనెల 22 నుండి ఆలమ ధ్వజ స్థంభం వద్ద ధ్వజారోహణంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా నిర్వాహకులు పట్ణంలోని ప్రధాన వీధుల వెంట ఏర్పాటు చేసిన లౌడ్ స్పీకర్ల ద్వారా నిత్య పూజలతో, జై శ్రీమన్నారాయణ నినాదాలతో హోరెత్తిస్తున్నారు. బ్రహ్మోత్సవాలు సందర్భంగా పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. రెండవ రోజు అధ్యయనోత్సవాలలో ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు, అర్చకులు ఆరుట్ల వేణుగోపాలాచార్యులు, బూర్గడ్డ నర్సింహాచార్యులు, టయ్యాల నర్సింహాచార్యులు దివ్యప్రబంధ సేవాకాలం, విష్ణు సహస్రనామ పారాయణాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనాటి వేడుకల్లో ఆలయ కమిటి అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, ప్రతినిధులు కాల్సాని వేణుమాధవరెడ్డి, మేర్గు నరేష్, శ్రీనివాసచారి, చిక్కుల నరేష్, హనుమాన్ భక్త మండలి గురుస్వాములు మేర్గు మల్లయ్య, బల్సుకూరి సంపత్‌లతో పాటు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.



# ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్ కొరకు వినతి

*కేసముద్రం, మే 20, ప్రభాతవార్త*

కేసముద్రం రైల్వే స్టేషన్‌లో ఇంటర్సిటీ, మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైళ్ల హాల్టింగ్‌ల కొరకు స్థానిక రాజకీయ నాయకులు రైల్వే అధికారులను కలిసి వినతిపత్రం అందజేసారు. రెవెన్యూ పరంగా అత్యధిక ఆదాయం కలిగిన కేసముద్రం రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ రెండు రైళ్లకు హాల్టింగ్ సౌకర్య కల్పించాలని కోరారు. అదేవిధంగా ప్లాట్‌ఫారంపై కోచ్ డిస్‌ప్లే బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. వివిధ ఆర్టీలకు చెందిన నాయకుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని చీఫ్ కమర్షియల్ మేనేజర్ ప్రవీణ్‌రెడ్డికి అందజేసారు. రైల్వే అధికారులను కలిసిన వారిలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావుతో పాటు రావుల మురళి, బండారు దయాకర్, గుగులోతు దస్రునాయక్, బనిశెట్టి వెంకటేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్, సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు మారుతినేని పాపారవు, సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.



# పెద్దల సభలో కొట్లాడే గొంతకను గెలిపించండి

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుడు మావైపు**

**-నయ వంచకుడు కాంగ్రెస్ వైపు**

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్‌రెడ్డి గెలుపు ఖాయం**

**-మాజీ ప్రభుత్వ విఫ్ బాల్క సుమాన్**

*హనుమకొండ ఎడ్యుకేషన్, మే 20, ప్రభాతవార్త :*

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి బలపరిచిన విద్యావంతుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి మంచి మెజార్టీతో గెలవబోతున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జోష్యం చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పాత్ర పోషించిన కాకతీయ యూనివర్సిటీ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని బాలస్కసుమన్, పలువురు పరిశోధక విద్యార్థులు, విద్యార్థి సంఘం నాయకులతో కలిసి సోమవారం ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రాజకీయ స్వార్థం కోసం ఓట్ల రాజకీయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, ఆ హామీలపై ఈ నయవంచక ప్రభుత్వాన్ని నిలదీయడానికి రాకేష్ రెడ్డిని విజ్ఞులైన మా పట్టభద్రులు గెలిపించాలని సుమన్ కోరారు. ఈనెల 27వ తేదీన సీరియల్ నెంబర్ 3లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఒక విద్యావంతుణ్ణి శాసన మండలికి పంపాలని బాల్క సుమన్ అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కందుకూరి ప్రభాకర్, డాక్టర్ పాలమాకుల కొమురయ్య, దామోదర్, బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర, కార్యదర్శి సూర్య కిరణ్, రాజేష్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అరూరి రంజిత్, బైరప ప్రశాంత్, కె.యు బిఆర్ఎస్వీ ఇంచార్జి జెట్టి రాజేందర్, యూనివర్సిటీ నాయకులు గొల్లపెల్లి వీరు, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

*త్రిపురారం,20మే,ప్రభాతవార్త:*

గ్రామాలలో పర్యావరణ పరిరక్షణతోపాటు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జ్ ఎంపిడివో వాసంశెట్టి సత్యప్రభ అఆన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో వన నర్సరీలను పకడ్బంధీగా నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామీ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో ప్రస్తుతం చేస్తున్న ఉపాధిహామీ పనులలో వనరుల పెంపుతోపాటు లేబర్ రిపోర్టింగ్‌ను పెంచి పారద్శకంగా పనులు చేపట్టాలన్నారు. విధులపట్ల ఎలాంటి అలసత్వం వహించకుండా అప్రమత్తంతో వ్యవహరిస్తూ వారి పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో స్మశానవాటికలు, వర్మి కంపోస్టు షెడ్లలో పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తడి పొడి చెత్తను వేరు చేయాలన్నారు.గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. సమస్యల పరిష్కారంలో గ్రామ ప్రత్యేక అధికారుల సిబ్బందిఉన్నారు.

# సబ్సిడీపై జీలుగ విత్తనాలు

*గూడూరు, మే 20, ప్రభాతవార్త*

సబ్సిడీపై అందజేస్తున్న జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అల్లె రాకేష్ కోరారు. రాబోయే వర్షాకాలానికి రైతులు తమ పంట పొలాల్లో భూమిని సారవంతం చేసుకోవడానికి ఉపయోగపడే పచ్చిరొట్ట ఎరువైన జీలుగ విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని గూడూరు, గాజులగట్టు గ్రామాలలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలలో సబ్సిడీ జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఎఓ తెలిపారు. మిరప, వరి సాగు చేసే రైతులు ఈ ప్రధాన పంటల ముందు జీలుగ పంటను పండిస్తే భూసారం పెరగడంతో పాటు సేంద్రీయ కర్బన పదార్థం పెరిగి నీటి నల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు. తద్వారా ప్రధాన పంటల పెరుగుదల సరిగా జరిగి అధిక దిగుబడి పొందవచ్చన్నారు. 30 కిలోల జీలుగ విత్తనాల బస్తా సబ్సిడీ ద్వారా రూ.1116లకు లభిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎఓ కోరారు.

# ప్రత్యేక తరగతుల నిర్వహణను పరిశీలించిన డిఇఓ

*కేసముద్రం, మే 20, ప్రభాతవార్త*




పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు స్థానిక జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను జిల్లా విద్యాధికారి రామారావు సోమవారం సందర్శించారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ తీరును ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. విద్యార్థులకు ఇవి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలను తీర్చడంలో ఏమేరకు సఫలీకృతులవుతున్నారన్న అంశంపై కూడా సమీక్షించారు. డిఇఓ వెంట నోడల్ అధికారి జగన్మోహన్‌రెడ్డి, హెచ్ఎం బి రాజు, ఉపాధ్యాయులు సదయ్య, సురేష్, యాదగిరి పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

*నడికూడ,ప్రభాతవార్త:*



కరెంట్ షాక్‌తో గుడికందుల కొమురయ్య వయస్సు 60 అనే వ్యక్తి మృతి చెందిన ఘటన నడికూడ మండల కంఠాత్మకూర్ గ్రామంలో జరిగింది.గ్రామంలో తెలుస్తున్న సమాచారం ప్రకారం కొమురయ్య ఇంటి ముందే కొత్తగా ఇంటి నిర్మాణం జరుగుతుండగా అందులో లేబర్ పనికి వెళ్లి పని అయిపోయిన అనంతరం ఇంటి యజమాని మళ్లీ పలవడంతో వెళ్లినాడు.అక్కడ కరెంట్ వైర్లు తగిలిస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ వైరు కొమురయ్యకు తగలి షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు.

# గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేసిన గౌటె లక్ష్మణ్

*రాజాపేట ప్రభాతవార్త:*

గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన బొల్లం రామయ్య కుటుంబానికి గౌటే లక్ష్మణ్ సోమవారం 50 కిలోల బియ్యం అందజేశారు. మిత్రులు ఏర్రగోకుల కృష్ణ, కూతురు లింగం, గుర్రం బాబు, గుర్రం శ్రావణ్, గౌటే రాజు, బాబు, కోయ రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్, గౌటే కృష్ణ, స్వర్గం బాలు, భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్, పుల్లంగారి వంశీ తదితరులు పాల్గొన్నారు. గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన వనం వెంకట నర్సు కుటుంబానికి గౌటే లక్ష్మణ్ 50 కేజీల బియ్యం అందజేశారు. కృష్ణ, లింగం, బాబు, శ్రావణ్, రాజుబాబు, రాజు, శ్రీరాముల ప్రశాంత్, మామిడి రాజు, వరిమడ్ల కనకయ్య, గౌటే ప్రశాంత్, కొత్త ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తరుగు లేకుండా తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**-బిజేపి నాయకులు చల్ల నారాయణ రెడ్డి**

**-కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన బిజేపి నాయకులు**

*కాటారం, మే 20, ప్రభాతవార్త*

తరుగు లేకుండా తడిచిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బిజేపి నాయకులు చల్ల నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కాటారం మండలంలోని ధన్వాడ, దేవరాంపల్లి, శంకరాంపల్లి గ్రామాల్లోని వరి కొనుగోలె కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని బిజేపి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా వారు జయశంకర్ భూపాలపల్లి అదనపు కలెక్టర్, డిసిఓలతో పాటు సంబంధిత అధికార యంత్రాంగానికి ఫోన్ చేసి రైతుల బాధలను వివరించడంతో పాటు, వెంటనే



ధాన్యాన్ని కొనుగోలు చేసి, తడిచిన ధాన్యానికి తరుగు తీయకుండా కొనుగోలు చేయాలని కోరారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం రైతుల బాధలను పట్టించుకోకపోవడం వలలన ధాన్యాన్ని సరైన సమయంలో కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కురిసిన వర్షాల మూలంగా ధన్వాడ, దేవరాంపల్లి, శంకరాంపల్లి గ్రామాలల్లో తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. రైతులకు వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఓట్ల ముందు అధికారంలోకి రావడానికి వందల లబద్ధపు వాగ్దానాలు చేసి రైతులకు ఒక క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని చెప్పి, రైతులకు భరోసా రూ.15000 ఇస్తామని, కూలీ రైతులకు రూ.12000 ఇస్తామని అబద్ధపు వాగ్దానాలను చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. కనీసం ఇప్పటికైన రైతుల గోసను దృష్టిలో పెట్టుకొని మధ్యధర కల్పించి తడిచిన వరి ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలని బిజేపి పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు వారు ప్రకటించారు. కార్యక్రమంలో బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, సీనీయర్ నాయకులు దుర్గం తిరుపతి, నాయకులు ఆత్మకూరి స్వామి యాదవ్, పాగె రంజిత్, గోగుల రాజేష్, రాజు, కొండా రాము, తదితరులు ఉన్నారు.

## కాటారం వార్త

**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన శ్రీనుబాబు

*మహాముత్తారం, మే 20, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలకేంద్రానికి చెందిన లింగమల్ల నాగయ్య(72) అనే వృద్ధుడు ఆదివారం గుండెపోటుకు గురై మరణించాడు. కాగా అదే దిగులుతో రోదిస్తు ఉన్న నాగయ్య భార్య లింగమల్ల లక్ష్మి(65) సోమవారం గుండెపోటుకు గురై మరణించింది. దీంతో ఆకుటుంబంలో ఇరవురి పెద్దలను కోల్పోయి తీవ్ర దు:ఖంలో మునిగి పోయింది. వెంటనే సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆకుటుంబాన్ని ఓదార్చి మరణించిన ఇరువురి భార్యభర్తల ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-పిఏసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి**

*కాటారం, మే 20, ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సింగిల్ విండో ఛైర్మన్ తోటపల్లి ప్రశాంత్ రెడ్డి కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లను ఆదేశించారు. సోమవారం పిఏసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. వరిధాన్యం కొనుగోలు విషయాల్లో ఎలాంటి జాప్యం ఉండవద్దని, కొనుగోళ్లను త్వరితగతిన వేగవంతం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తడిచిన ధాన్యం విషయంలో రైతులకు భరోసా కల్పిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలతో ఎన్ని విమర్శలు చేసినా కానీ రైతుల విషయంలో తాము నిష్పక్షపాతంగా ఉంటూ కొనుగోళ్లను చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాల లబ్ధి చేకూరేవిధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ విషయంలో తాము ఎప్పటికప్పుడు సెంటర్ ఇంచార్జ్‌లతో మాట్లాడుతూ వేగంగా కొనుగోళ్లు జరిగేలా చూస్తున్నామని అన్నారు. ఈసమావేశంలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, డైరెక్టర్‌లు అయిలి రాజబాపు, బాసాని హిమాకర్, దంద్రు రాజయ్య, బండి రమేష్, అయిత కృష్ణవేణి, మారుపాక రాజేశ్వరిలు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబానికి సీపీయం ఎప్పుడు అండగా ఉంటుంది

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి సీపీఐ(ఎం) ఎల్లప్పుడు అండగా నిలుస్తుం దని భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. సోమవారం అనారోగ్యంతో మృతిచెందిన ఆ పార్టీ అశోక్‌నగర్ శాఖ కార్యదర్శి వనమ్మ భర్త అప్పల్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకట రామారావు, పారెల్లి సంతోష్‌కుమార్, నాదెండ్ల లీలావతి, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి డీ.సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు జీవనజ్యోతి, సంద్ర భూపేంద్ర, ఎంవీఎస్ నారాయణ, తదితరులు నివాళులు అర్పించారు.

# తడిచిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**-ఎమ్మెల్యే మాధవరెడ్డి**

*నర్సంపేట, మే 20, ప్రభాతవార్త*



ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు వరి ధాన్యం తడుస్తున్న క్రమంలో చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మాధవరెడ్డి స్పందించి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా దెబ్బతిన్న వరి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తడిచిన ధాన్యాన్ని రైస్‌మిల్లర్లు తప్పనిసరి కొనుగోలు చేయాలని నాణ్యత లోపం పేరుతో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని కేంద్రాల నిర్వాహకులు తక్షణమే కాంటాలు వేసుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీ చేస్తున్న ఆరోపణలు ఎవరు పట్టించుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రైతులు ఎవరు అధైర్యపడోద్దని ఎమ్మెల్యే సూచించారు.

# లక్ష్మీదేవి కుంటను సందర్శించిన ఇంజనీరింగ్ అధికారులు

*చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త*

మండలంలోని గుంటూరుపల్లి గ్రామ శివారు లక్ష్మిదేవి కుంటను ఇంజనీరింగ్ అధికారులు సోమవారం సందర్శించారు. వర్షాకాలం వచ్చిందంటే తూము నుండి నీళ్లు లీకై వృదాగా పోతుంటాయి. అంతేగాకుండా పలు చోట్ల కట్ట గండిపడే పరిస్థితి నెలకొంటుంది. అంతేగాక మత్తడి సైతం అధ్వానంగా మారిపోయింది. దీంతో ఈ కుంట ఆయా కట్టు కింద ఉన్న రైతులు ఆందోళన గురవుతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ఇచ్చిన సమాచారంతో సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు కృష్ణ, నితన్‌లు కుంట కట్టను తూములను నిశితంగా పరిశీలించారు. రైతులను అడిగి పలు విషయాలు నమోదు చేసుకున్నారు. తూము మరమ్మత్తుల కోసం నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందిస్తామని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి అనుమతి రాగానే పనులు చేపడుతామని అధికారులు పేర్కొన్నారు. వీరి వెంట మాజీ వైస్ ఎంపిపి గుగులోతు భరత్, రైతులు ఉన్నారు.



# మృత్యువులోను వీడని భార్యభర్తల బంధం

**-ఒకరోజు తేడాలో వృద్ధ దంపతులు గుండెపోటుతో మృతి**

**-శోకసంద్రంలో వృద్ధ కుటుంబీకులు**

**-పరామర్శించిన పలువురు నాయకులు**

*మహాముత్తారం, మే 20, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రంలో వృద్ధ దంపతులు గుండెపోటుకు గురైన సంఘటన చోటుచే సుకుంది. మహాము త్తారం మండలకేంద్రానికి చెందిన లింగమల్ల నాగయ్య(72)అనే వృద్ధుడు ఆదివారం గుండెపోటుకు గురై మృతి చెందాడు. అదే దిగులుతో రోదించిన నాగయ్య భార్య లక్ష్మి(65) సోమవారం గుండెపోటుకు గురై మరణించడంతో ఆకుటుంబం తీవ్ర రోదించింది. మృత్యువు ఇరువురిని ఒక రోజు వ్యత్యాసంతో గుండెపోటు రూపంలో కబలించడంతో వృద్ధ దంపతుల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఇంటి పెద్ద దిక్కులను ఒకేసారి కోల్పోవడంతో మండలంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. దీంతో పలువురు నాయకులు, తదితరులు ఆకుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

పట్టణంలో సినీ హీరో జూనియర్ ఎన్‌టీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అజీమ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అజీమ్ అభిమానుల సమక్షంలో కేక్‌ను కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ .. భద్రాద్రి రాముల వారి ఆలయంలో కుటుంబసభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు జరిపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు కోటి, పేరం రమేష్, శ్రీను, భూక్య రవి, మధు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు క్రీడాపోటీలు

ప్రభాతవార్త‌ప్రతినిధి-హన్మకొండ:

గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్‌సభ్యులైన జరనలిస్టు మిత్రులకు ఆటవిడుపు ఉల్లాసం కోసం క్రీడల పోటీలు నిర్వహించాలని ప్రెస్‌క్లబ్ నిర్ణయించింది. క్రికెట్, వాలీబాల్, క్యారం, చెస్, షటిల్ ఆటలు పోటీలు నిర్వహించాలని నిర్ణయించామని గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొల్ల అమర్‌లు ప్రకటించారు. క్రీడలలో ఆసక్తి ఉన్న జర్నలిస్టులు రేపటి నుండి నాలుగు రోజుల పాటు క్లబ్‌కి వచ్చి నేరుగా నాలుగు పేర్లు నమోదు చేసుకోవాలని, అన్ని క్రీడాంశాలకు సంబంధించి జర్నలిస్టులు (వెస్‌మినహా) జట్లుగావారిగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. గడువులోగా పేర్లు నమోదు చేసుకొని వారికి క్రీడా పోటీలలో పాల్గొనే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. పేర్ల నమోదు అనంతరం క్రీడాంశాల వారీగా డ్రాలు తీసి పేర్లను ప్రెస్ క్లబ్ నోటీస్ బోర్డుపై అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఆ తదుపరి క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరుగుతుందని ప్రకటనలో తెలియజేశారు.

## ఛలో బస్‌భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**-ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ రీజినల్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్**

ప్రభాతవార్త-బాలసముద్రం:

మే-21న ఛలో బస్‌భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ రీజినల్ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తెలంగాణ ఆర్టీసి కార్మికులు కట్టు బానిసలుగా బ్రతుకుతూ దినదిన ఒక గండంలాగా తమ విధులను నిర్వహిస్తున్నారన్నారు. ఇది జగమెరిగిన సత్యం. 70 సంవత్సరాల ఆర్టీసి చరిత్రలో డ్రైవర్ కండక్టర్లను ఉద్యోగులను విభజించి పాలించు విధానాన్ని మన ఎండీ శ్రీకారం చుట్టారు. ఈ వివక్ష విధానాన్ని ఆర్టీసీ కార్మిక వర్గమంతా ముక్తకంఠంతో ఖండించి తిప్పి కొట్టడానికి ముందుకు రావాలని కోరారు. ఒక పక్క చాలి చాలని జీతాలు, మరో ప్రక్క మానసిక వేధింపులు, ఇంకో పక్క అధిక పనిభారాలు తట్టుకోలేక ఎవరికి చెప్పుకోవాలో దిక్కులేక అనునిత్యం నరకయాతన అనుభవిస్తున్న కార్మిక వర్గం ఒక్కసారి పిడికి బిగించి బానిస సంకెళ్లను తెంచి ఉద్యమించినప్పుడే మన హక్కులు సాధించబడుతాయన్నారు. మే 21న ఛలో బస్‌భవన్ కార్యక్రమంకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ఆర్టీసి కార్మికుల ఆక్రందనలు ఈ ప్రభుత్వానికి, యాజమాన్యానికి చాటి చెప్పాలని ఎం. శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## పట్టభద్రులంతా మీపక్షాన నిలబడి పోరాడే వ్యక్తికి పట్టం కట్టండి

ప్రభాతవార్త- బాలసముద్రం:



రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో సీరియల్ నెంబర్ 1కి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి, అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని టీఎస్ఎన్‌పీడీసీఎల్ కేంద్రం కార్యాలయం, ఎస్ఈ కార్యాలయం, డీఈ కార్యాలయాలలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పులి సరోత్తంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, యువమోర్చా అధ్యక్షులు తీగల భరత్‌గౌడ్, జిల్లా నాయకులు తోపుచర్ల మధుసూధన్‌రావు, నర్మెట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ గ్రేటర్, వనిత వాసవి క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గల వాసవి ఫంక్షన్‌హాల్ నందు సారపాక వసవి క్లబ్ గ్రేటర్, వనిత వాసవి క్లబ్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. వాసవిక్లబ్ వీ106ఏ గవర్నర్ గుమ్మడివెల్లి శ్రీనివాసరావు హాజరై సభ్యులచే, ప్రెసిడెంట్, సెక్రటరి, ట్రెజరర్‌ల చేత ప్రమాణ స్వీకారం జరిపించారు. ముఖ్య అతిధిగా దోసపాటి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. అదేవిధంగా వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్‌గా పచ్చిపులుసు మనోజ్‌కుమార్, సెక్రటరి కంటల రాజేష్, ట్రెజరర్, శిఖకొల్లి పవన్‌కుమార్, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరి ఊటుకూరు స్వరూపరాణి, సెక్రటరి పాలెపు హిమబిందు, ట్రెజరర్ ఆలపాటి హిమజలు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గం చేత అమ్మకు వందనం, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న స్వరాజ్యలక్ష్మి అనే మహిళకు రూ.25,816లు, పాల్వంచ వలవాది ప్రకాష్ ట్రస్ట్ నుంచి రూ.8వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి గోల నరసింహారావు, ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ ధర మల్లికార్జునరావు, ఆర్సీ విశ్వనాథ్ గుప్తా, రేపాల శ్రీనివాసరావు, పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, భూమా వెంకట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్ధిని కలిసిన ప్రకాష్‌రెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల గ్రాడ్యుయేట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్ధి ఏనుగుల రాకేష్‌రెడ్డిని సోమవారం బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ యువనేత పాలం ప్రకాష్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. భద్రాద్రికొత్తగూడెంలో జరిగిన ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ అభ్యర్ధిని ప్రకాష్‌రెడ్డి కలిశారు. రాకేష్‌రెడ్డి గెలవడానికి పట్టభద్రులను ఉత్తేజపరిచి శక్తివంచన పనిచేస్తానన్నారు.

## గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**-టీపీసీసీ ఎస్టీ సెల్ స్టేట్ కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం కేంద్రంగా గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కో.ఆర్డినేటర్ తెల్లం నరేష్ ప్రభుత్వ అధికారులకు సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన తెల్లం నరేష్ ఒక ప్రకటనలో తెలుపుతూ .. ఇంటర్‌లో విద్యనభ్యసించేందుకు గిరిజన గురుకుల మహిళా కళాశాల ఉందని, అనంతరం డిగ్రీ చదువుకునేందుకు డిగ్రీ గురుకుల కళాశాల లేకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దాని వల్ల ఆర్థిక భారం పెరిగి ఏజెన్సీలోని గిరిజనులు ఉన్నత చదువులు అభ్యసించలేకపోతున్నారని ఆయన వాపోయారు. పిల్లలు తమ చదువులను ఆపేసి వ్యవసాయ కూలీలుగా మారే దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని భద్రాచలంలో మహిళా గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.




## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ రైతు భరోసా వెంటనే కల్పించాలి

**-డిమాండ్ చేస్తున్న తహసిల్దార్ జగత్ సింగ్‌కు వినతిపత్రం అందించిన బీజేపీ నాయకులు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండల కేంద్రంలో సోమవారం విలేఖర్లతో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అనుసరిస్తూ తహసిల్దార్‌కు జగత్ సింగ్‌కు వినతి పత్రాన్ని అందించినట్లు ఈ సందర్భంగా అన్నారు. నాయకులు మాట్లాడుతూ.. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, ప్రతి రైతుకు ఎకరాకు రూ.15వేలు రైతు భరోసా వెంటనే ఇవ్వాలని, కౌలు రైతులకు ఎకరానికి రూ.15000 ఇవ్వాలని, రైతూ కూలీలకు రూ.1200తో పాటు ప్రతి క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ అందించాలని, రూ.2లక్షల రుణమాఫీతో పాటు ఇందిరమ్మ ఇల్లు వెంటనే అమలు చేయాలని బీజేపీ పార్టీ డిమాండ్ చేయడం జరిగిందనీ ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఆడేపు శ్రీవర్ధన్, పల్లెపాటి మధుకర్, ఆరెపల్లి వినోద్, మాంతుర్తి శ్రీకాంత్, హింబరు శ్రీనివాస్, కోడం రమేష్, చిర్ర శ్రీనివాస్, కోలిపాక శ్రీనివాస్, రాజు, కరుణాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి: బీజేపీ

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఎమ్మార్వో ప్రవీణ్‌ను బీజేపీ కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. సోమవారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు త్వరితగతిన నష్టపరిహారం చెల్లించాలని తరుగు తేమ ఇలాంటి కారణాల చేత కొనుగోలు చేయాలని అసెంబ్లీ ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టోలో కౌలు రైతులకు 15వేల రైతు భరోసా, 2 లక్షల రుణమాఫీ, వరి ధాన్యం 500 బోనస్ తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. రైతుల పట్ల తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఎమ్మార్వో ఆఫీస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంబంధం బండారి కరుణాకర్, వేముల ప్రసాద్, ఐతసాయి, దొంగల రానా, బైరి సదానందం, పృధ్వి, గద్ద రాజేందర్, సాయి యాదవ్, కాలరు వికాస్, బుద్దసాని వీరన్న, సుప్పరి నవీన్, మాడుగుల అజిత్, బోడ రమేష్, భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ గ్రహీత మహిళకు ఎమ్మెల్యే సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో పనిచేస్తున్న ఆదివాసీ మహిళ కుంజా బేబీ డాక్టరేట్ పొందింది. ఈ సందర్భంగా ఆమెను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, చింతాడి రామకృష్ణ, జాస్తి గంగాభారతి, పిట్టల లక్ష్మికాంతం, కేతినేని లలిత, మాజీ ఎంపీటీసీలు మానె కమల,కోర్సా జ్యోతి, ఒగ్గే అనురాధ, సీతా, రసూల్ బీ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### వాన నీటిని ఒడిసి పట్టాలి లేకుంటే విపత్తులే

### ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

### లక్ష్మీదేవిపేట పంచాయతీ టి.కార్యదర్శి ప్రసాద్

### వీఆర్ఏ, పర్యావరణ వేత్త అలుగోజు దేవెంద్రాచారి

**ములుగు, మే 20, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని పర్యావరణ వేత్త అలుగోజు దేవెంద్రాచారి అన్నారు. పుట్టిన రోజు సందర్భంగా ఆయన గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి తాళ్లపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో తుమ్మల కుంట ప్రాంతంతో పాటు, గ్రామ పంచాయతీ పరిసరాల్లో, పాలంపేట రోడ్డుకు మొక్కలు నాటారు. అలాగే గ్రామస్థులకు ఇంటింటికి మొక్కలు నాటేందుకు సుమారు 100 మొక్కలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మనిషి రోజుకు సుమారు ఐదు లీటర్లు త్రాగుతాడని, ఒక మనిషి శరీరంలో సుమారు 70 శాతం నీరు ఉంటుందని, మన భూమి మీద 70 శాతం నీరు ఉంటే 25 శాతం భూమి ఉందని అందులో త్రాగడానికి 0.01 శాతం మాత్రమే ఉపయోగపడుతుందని తెలిపారు. వర్షం కురిసినప్పుడు నీరు ను ఒడిసి పట్టుకోలేక కుంటలు, చెరువులు, నదుల గుండా సముద్రంలో కలుస్తుందని, అంటే 75 శాతం నీరు ఎప్పుడో అది 80 నుండి 85 శాతం కు జారిపోవచ్చునని మన శరీరంలో నీరు 75 శాతం ఉంటే రోజుకు సుమారు 5 లీ. నీరు త్రాగాలని, ఇప్పుడున్న పరిస్థితిలో మనం లీటర్‌కు రూ. 20 లు పెట్టి రోజుకు 100 రూపాయలు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం బోర్లు, నల్లాలు లేక చుట్టు పక్కల చెరువులో నీరు ఉన్నందున నీరు కొనుక్కోవాల్సిన అవసరం లేదని, వచ్చే రోజుల్లో మీ పిల్లలకు వాళ్ల పిల్లలకు ఐదు లీటర్లు కి వంద రూపాయలుకు దొరుకుతుందని వారు తెలిపారు. పుట్టిన రోజున తుమ్మల కుంటకు చెట్లు నాటడం ఉద్దేశం కట్ట ధృడంగా ఉంటుందని, పర్యావరణం కాపాడిన వారమవుతామని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణానికి జీవం పోయాలని అలుగోజు దేవేందర్, తాళ్లపల్లి ప్రసాద్‌లు తెలిపారు.





# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ధాన్యం కొనుగోలు వెంటనే చేపట్టాలి

### నీటిపాలవుతున్న రైతుల చెమట చుక్కలు

### రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

### బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు జంపన్న నాయక్

**ములుగు మే 20, ప్రభాతవార్త :** ఆరుగాలం శ్రమించి పండించిన వరిధాన్యం అకాల వర్షాల కారణంగా నీటి పాలవుతుందని, ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ తెలిపారు. ములుగు నియోజకవర్గంలోని పలు గ్రామాలలోని కల్లాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా జంపన్న నాయక్ మాట్లాడుతూ అకాల వర్షాలకు తడిసి ముద్దయిన రైతుల చేతి కష్టం నీటి పాలు కాగా తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి తెలంగాణ ప్రజలకు అన్నదాతగా నిలిపారని పేర్కొన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏనాడు రైతుల కంట నీరు రాకుండా ఉచిత కరెంటు ఇచ్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించారని తెలిపారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని జంపన్న నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బీటీరోడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**చంద్రుగొండ, మే 20 - ప్రభాతవార్త:** మండలంలోని గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయించి వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మండల బీజేపీ పార్టీ నాయకుడు గుగులోత్ శ్రీనివాస్ నాయక్ కోరారు. సోమవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలిసి వినతి పత్రం అందించారుర. చంద్రుగొండ నుంచి పోకలగూడెం మీదుగా నల్లబండబోడు వరకు 4 కిలో మీటర్లు బీటీ రోడ్డు, వెంకట్యాతండా పంచాయతీలో వంకనంబర్ నుంచి నల్లబండబోడు వరకు 3 కిలో మీటర్లు బీటీ రోడ్లు వెంటనే మంజూరు చేయించాలని అన్నారు. మంగయ్య బంజర మెయిన్‌రోడ్ నుంచి 2 కెఇలో మీటర్ల పరిధిలో గుట్టపైన ఉన్న శివాలయం వరకు బీటీరోడ్డు, వెంకట్యాతండాలో ముత్యాలమ్మ గుడి బీటీ రోడ్డు నుంచి వెంకట్యాతండా డంపింగ్ యార్డు వరకు 3 కిలో మీటర్లు బీటీ రోడ్డు మంజూరు చేయించాలని కోరారు.



# పిడుగుపాటుకు ఇల్లు దగ్ధం

**కొత్తగూడెం/సుజాతనగర్, మే 20 - ప్రభాతవార్త:**



సుజాతనగర్ మండలంలోని కోయగూడెం పంచాయతీ శివారు ఉప్పరిగూడెం గ్రామంలో మాలోత్ లక్ష్మణ్ ఇంటిపై పిడుగు పడటంతో ఇంట్లో ఉన్న వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. ఇంట్లో ఉన్న 20 బస్తాల బియ్యం, 1 క్వింటా జొన్నలు, టేబుల్, గ్రైండర్, మిక్సర్, బీరువా పూర్తిగా కలిపోయాయి. డబుల్‌కాట్ మంచం, టీవీ, వాషింగ్ మిషన్, గ్యాస్ పొయ్యి, వంట సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో బాధితులు లబోది బోమన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# పిడుగుపాటుకు పది పశువులు మృతి

**పాల్వంచ క్రైం, మే 20 - ప్రభాతవార్త:** పాల్వంచ మండలంలోని రేగులగూడెం పంచాయతీ రాళ్లచలక గ్రామంలో ఘోరం జరిగింది. సోమవారం సాయంత్రం నాలుగు గంటల సేమయంలో వర్షం కురిసింది. ఉరుములతో కూడిన భారీ వర్షం పడటంతో పిడుగుపాటుకు పది పశువులు దుర్మరణం చెందాయి. నిరుపేద రైతులు పద్దం లక్క, మడకం జోగా, మడివి లక్క అనే రైతులకు చెందిన ఆవులు అన్ని మృత్యువాత పడ్డాయి. నిరుపేద రైతులైన తమను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ములుగు వార్త

# భవన నిర్మాణ కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు



**ములుగు, మే 20, ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఆవరణలో భవణ నిర్మాణ కార్మికులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఉచిత న్యాయం, కార్మికుల చట్టం వారికి ఉన్న హక్కులు, ఫోక్సో చట్టాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటి చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోతు స్వామి దాసు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్, మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కర్రల ట్రాక్టర్ పట్టివేత- నిందితులపై కేసు నమోదు



**జూలూరుపాడు, మే 20 - ప్రభాతవార్త:** మండలంలోని పాపకొల్లు బీటు చీమలపాడు అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా కర్రలు తరలిస్తున్న ట్రాక్టర్‌ను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు పడమటి నర్సాపురం గ్రామానికి చెందిన మాలోత్ కిషోన్ అనే వ్యక్తి కాకరపాదులకు సపోర్టుగా నిలిపేందుకు కిరాయి ట్రాక్టర్‌పై 160 కర్రలను తరలిస్తుండగా అటవీశాఖ సిబ్బంది పట్టుకొని స్థానిక రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా రేంజర్ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ... పట్టుకున్న అటవీ ఫలసాయం విలువ రూ.21 వేలు ఉంటుందని నింధితులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎఫ్ఎస్‌వో మల్లయ్య, కిషన్, చింతా వెంకటేశ్వర్లు, విజయలక్ష్మీ, ఎఫ్‌బీవోలు, ఫైర్ వాచర్లు లాజరు, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఆలయ ప్రతిష్ఠామహోత్సవాలు

**కొత్తగూడెం టౌన్, మే20 - ప్రభాతవార్త:** ఆలయంలో ప్రతిష్ఠామహోత్సవాలను వేడుకగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కొత్తగూడెం పవర్‌హౌస్‌బస్తిలోని శ్రీచంద్రమౌళీశ్వరాలయంలో శివలింగ ప్రతిష్ఠామహోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 21 నుంచి 25వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వాహన సేవలు, గురువారం కల్యాణ వేడుక, శక్రవారం రథోత్సవం, శనివారం పూర్ణాహుతి కార్యక్రమాలుంటాయన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గోనాలని కొరారు.



# లారీ ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం

**దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :**
స్థానిక మండల పరిదిలోని గట్టుగూడెం సమీపంలో సోమవారం ఉదయం లారీ ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గట్టుగూడెం గ్రామానికి చెందిన దుగ్గిరాల సత్యనారాయణ (50) అనే వ్యక్తి గున్నేపల్లి లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్ళి తిరిగి వస్తూ గట్టుగూడెం సమీపంలో మెట్ట వద్ద ఉన్న తన నివాసానికి ద్విచక్రవాహనం పై వస్తున్నాడు. ఇంతలో సత్తుపల్లి వైపుగా వెళుతున్న రాజమండ్రికి చెందిన 16 చక్రాల





బొగ్గు వాహనం ఢీ కొట్టడంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతునికి తల్లి , ఒక కూతురు ఉన్నట్లు సమాచారం. భార్య గతంలోనే మరణించినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక యస్సై సాయికిషోర్ రెడ్డి కేసునమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు మావోయిస్టు పార్టీ కమిటీ సభ్యులు

# గ్రామ కమిటీ ఇంచార్జి లొంగుబాటు

### - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

**కొత్తగూడెం క్రైం, మే 20 - ప్రభాతవార్త:**
నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ఒక గ్రామ కమిటీ ఇంచార్జి పోలీసులు ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వివరాలను వెల్లడించారు. ఏటూరు నాగారం - మహదేవ్ పూర్ ఏరియా కమిటీ సభ్యుడు కిష్టారం పీఎస్ నిమ్మలగూడెంకు చెందిన కోవాసి గంగా అలియాస్ మహేష్ అలియాస్ జనార్ధన్, అదే ఏరియాకు చెందిన సోడి ఉంగ అలియాస్ ఝాన్సి (భర్త మహేష్)లతో పాటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా కిష్టారం పీఎస్ పుట్టపాడుకు చెందిన కలుమ బుద్ర అనే ముగ్గురు సీఆర్‌పీఎఫ్ 81 బెటాలియన్ 141 బెటాలియన్, జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. కోవాసి గంగ అలియాస్ మహేష్ 2009 సంవత్సరంలో మావోయిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడై ఏటూరు నాగారం - మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ మిలీషియా సభ్యుడిగా ఏరి 2015లో ఏసీఎంగా పదోన్నతి పొందాడు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ పద్దతుల పట్ల విరక్తి చెంది లొంగిపోవాలని నిర్ణయించుకొని



వివాహం చేసుకోవడం జరిగింది. మావోయిస్టు పార్టీ పద్దతులు నచ్చక మెరుగైన జీవితాన్ని గడపటానికి తన భర్తతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. కలమ బుద్ర తన చిన్న వయస్సులోనే అనగా 2002లో నిషేదిత మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యుడిగా చేరి ఒక సంవత్సరం తర్వాత చైతన్య నాట్య మండలిలో పది సంవత్సరాలు పాటు కళాకారుడిగా, గాయకుడిగా పనిచేశాడు. ప్రస్తుతం పుట్టపాడు గ్రామం డీఏకేఎంఎస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్టు ఆదివాసీ ప్రజలలో ఆదరణ నమ్మకం కోల్పోయి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి

ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఈ విషయాలన్నింటినీ ఆలోచించి ఈ ముగ్గురు పార్టీని వీడి పోలీసుల ఎదుట లొంగిపోయారని అన్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల వేదింపులు భరించలేక చాలా మంది దళసభ్యులు లొంగిపోవడానికి సిద్దంగా ఉన్నారు. జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా కౌన్సిలింగ్‌కు హాజరయ్యారని కుటుంబ సభ్యులు, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వారిని బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమం మంచి సత్ఫలితాలు ఇస్తుంది. ఈ కార్యక్రమంలో భద్రాచలంఏఎస్పీ పరితోష్







పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. సోడి ఉంగ అలియాస్ ఝాన్సీ 2019లో నిషేదిత మావోయిస్టుపార్టీ ఏటూరు నాగారం - మహదేవ్‌పూర్ ఏరియా కమిటీలో దళ సభ్యురాలిగా చేరి అదే కమిటీకి సభ్యుడిగా పనిచేస్తున్న కోవాసి గంగ అలియాస్ మహేష్‌ను

మాత్రమే పరిమితమైంది. కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్లే లక్ష్యంగా పనిచేస్తున్న ఏజెన్సీ ప్రాంత అభివృద్దిని అడ్డుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెంది తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు

పంకజ్, 141 సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ కమల్ వీర్ యాదవ్, 81 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ కన్వార్, చర్ల సీఐ రాజువర్మ, ఎస్సై టీవీఆర్ సూరి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**
యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడం వలన వర్షాలు పడి తీవ్రంగా రైతులు నష్టపోతున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఏ గ్రేడ్ రేటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చెయ్యాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎతుత్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా



ఉపాధ్యక్షులు చొక్కా రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాళభైరవ, రాములు, భువనగిరి మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మానిక్యం రెడ్డి, పట్నం కిట్టు, దిలీప్, వెంకటేష్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం



## పిడుగుపాటుకు దుక్కిటెద్దు ఆవు మృతి



**కల్లూరు, మే 20, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన వినుకొండ దానియేలు అనే పేద రైతు, వ్యవసాయం నిమిత్తం, దుక్కి నిమిత్తం సుమారు రూ. 80 వేలు విలువ చేసే ఎద్దును గత పది రోజుల క్రితం కొనుగోలు చేశాడు. ఆదివారం కురిసిన అకాల వర్షం వలన వెన్నవల్లి రోడ్డులో గల బావన్న నారాయణ మామిడి తోటలో విగతజీవిగా పడి ఉండటం చూసి రైతు దానియేలు కళ్ళు తిరిగి పడిపోయాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఎద్దు వద్దకు వచ్చి పరిశీలించారు. ప్రభుత్వమే రైతుకు న్యాయం చేయాలని ఆవేదన బాధితుడు వాపోతున్నాడు. ఇదిలా ఉండగా రావికంపాడు గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఆవు కూడా పిడుగుపాటుకు మృతిచెందింది.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి



**చంద్రుగొండ, మే 20 - ప్రభాతవార్త:**
మండలంలోని గుర్రాయిగూడెం గ్రామంలో కాక కృష్ణయ్యకు చెందిన ఆవు సోమవారం విద్యుదాఘతానికి గురై మృత్యువాత పడింది. బాధితుడి కథనం ప్రకారం... రోజులాగే సోమవారం చేల వద్ద మేతకు ఆవును వది లారు. గ్రామ శివారులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదా ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ రూ.70 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

## విద్యుత్‌ఘాతంతో దుక్కిటెద్దు మృతి



**జూలూరుపాడు, మే 20 - ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామంలో భూక్యా బాబూలాల్ అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు విద్యుత్‌ఘాతంతో మృతి చెందింది. గ్రామం సమీపంలో పంట పొలాల్లో గాలివాన కారణంగా విద్యుత్ తీగె కింద పడింది. మేత కోసం అటువైపు వెళ్లిన మూగజీవి ప్రమాదశాత్తు తెగిపడిన కరెంట్ తీగె తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ సుమారు లక్షన్నర ఉంటుందని రైతు తెలిపాడు. విద్యుత్‌శాఖ ఇంజనీర్ సతీష్, పశువైద్యాధికారి బద్దులాల్, ఆ శాఖ సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*మహబూబాబాద్,మే20,ప్రభాతవార్త*

ఆయుష్మాన్ ఆరోగ్యమందిరాలకు వస్తున్న ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.కళావతి బాయి అన్నారు. సోమవారం కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని ఈదులపూసపల్లి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సంద ర్శించి రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12వారాల్లోపు గర్భిణి స్త్రీలను నమోదు చేయాలని, వారికి మొదటి, రెండవ పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారితో చేయించాలని, మూడు,నాలుగు పరీక్షలు జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని స్త్రీ వైద్య నిపుణులతో చేయించు కునేలా అవగాహన కల్పించాలన్నారు. సిజెరియన్ ప్రసవాలు తగ్గించి సాధారణ ప్రసవాల సంఖ్య పెంచే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాలపై నిఘా ఉంచాలన్నారు. అదేవిధంగా అసంక్రమిత వ్యాదులైన బిపి, షుగర్, క్యాన్సర్ వ్యాదుల కొరకు 30సంవత్సరాల పైబడిన వారిని స్క్రీనింగ్ చేసి అవసరమైన వారికి మందులు అందించాలన్నారు. వ్యాది నిరోదక టీకాలు వందశాతం



పూర్తిచేయాలని అన్నారు. ఆర్‌బిఎస్‌కె వైద్యాధికారులు, సిబ్బంది అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం ప్రకారంగా విధులు నిర్వ హించాలని లేనియెడల తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మాస్‌మీడియా ఆఫిసర్ కొప్పు ప్రసాద్, మిడ్‌లెవల్ హెల్త్ ప్రొవైడర్ సౌజన్య, ఆరోగ్య కార్యకర్త గోవిందమ్మ, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయ భూములను కాపాడాలి

**-జిల్లా ఎండోమెంట్‌శాఖ పరిశీలకులు కవిత**

*మరిపెడ,మే20,ప్రభాతవార్త*

మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో శ్రీ అగస్టేశ్వరస్వామి ఆలయ భూములను కాపాడుకోవాలని ఎండోమెంట్‌శాఖ పరిశీలకులు నందనం కవిత అన్నారు. సోమవారం దేవుని భూముల కౌలు వేలంపాటకు హాజరైన ఆమెకు ఆలయ పూజారి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన వేలంపాట కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 285సర్వే నెంబర్‌లో 14.25ఎకరాలు, 290సర్వే నెంబర్‌లో 7ఎకరాలు, 291సర్వే నెంబర్‌లో 5గుంటలు, 292,294,295,296 సర్వే నెంబర్లలో 6.2ఎకరాలు భూమి ఉందన్నారు. ఈ భూముల్లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు మట్టి త్రవ్వకాలు జరిపారని అలాంటివి చేసినట్లైతే దేవదాయచట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూములను రక్షించుకునే బాధ్యత గ్రామస్తులదే అన్నారు.



**-దేవుని భూమి కౌలు వేలంపాట:**

27ఎకరాలకు రూ.లక్షా 18వేలు శ్రీ ఆగస్టేశ్వరస్వామి ఆలయానికి



సంబందించిన భూములను దేవదాయశాఖ అధికారుల సమక్షంలో గ్రామానికి చెందిన రైతులు కౌలుకు వేలం పాడారు. ఈ వేలంపాట కార్యక్రమంలో దేవాదాయ శాఖ డివిజనల్ పరిశీలకులు నందనం మరిపెడ ఈవో కె.వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ మార్క్ శేఖర్, అర్చకులు ప్రసాద్‌శర్మ, గ్రామస్థులు ఒంటికొమ్ము సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకటరామారావు, రావుల వెంకట రెడ్డి, రాములు, వీరయ్య, లచ్చయ్య, రవి, యాదగిరి, ఉపేందర్, ఎల్లయ్య, వెంకయ్య, జినక ఉప్పలయ్య, జిన్నా ఎల్లయ్య, జినక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జాడి కీర్తిభాయి మరణం పార్టీకి తీరని లోటు

**-గొప్ప నాయకురాలిని కోల్పోయాం**

**-కీర్తి భాయి దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీనుబాబు**

*మహాముత్తారం, మే 20, ప్రభాతవార్త*

మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాడీ కీర్తి భాయి రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో పాల్గొనీ వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కీర్తిబాయి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు, పార్టీ కోసం ఎనలేని కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకురాలిని కోల్పోయిందని అన్నారు.

**-జాడీ కీర్తిభాయి అంటే ధైర్యం, చిత్తశుద్ధి..**

కీర్తిభాయి బస్ లో, కార్ లో , బైక్ ల మీద లిఫ్టలు అడిగి పగలనక రాత్రనక ప్రజల కోసం వెళ్ళి ప్రజల కష్ట సుఖాలు తెలుసుకోని ఆ సమస్య



పరిష్కారమయ్యేవరకు పట్టువిడువని లీడర్ కీర్తిభాయి అని అన్నారు. ఆమె లాంటి లీడర్ మల్ల పుట్టారని శ్రీనుబాబు అన్నారు. యంగ్ లీడర్ జాడి కీర్తి భాయి అని వారు మన అందరి గుండెల్లో ఉన్నారని కీర్తిభాయి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని శ్రీనుబాబు అన్నారు. ఆమె ఆత్మకి శాంతి చేకూ రాలని ఆ భగవంతున్ని కోరుకుంటూ మరోసారి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు శ్రీనుబాబు ప్రకటించారు. వారితో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించిన సీపీ


*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఇటీవల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములకు ఏర్పాటు చేసిన మూడు అంచెల భద్రతను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా సోమవారం ఆకస్మిక తనఖీ చేశారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పోలీస్ కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు స్ట్రాంగ్ రూములు మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమీషనర్ సంబంధిత కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పులి రమేష్, సిపి వెంట ఉన్నారు.



## వార్త కథనానికి స్పందన

*మహబూబాబాద్,మే20,ప్రభాతవార్త*



వార్త దినపత్రికలో సోమవారం వచ్చిన 'డబ్బులు ఇస్తేనే గాని పెన్ను కదులదు' అనే కథనానికి జిల్లా వైద్యఆరోగ్యశాఖ స్పందించింది. ఈ మేరకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధాకారి బి.కళావతిబాయి సంబందిత ఉద్యోగిపై విచారణ నిమిత్తం అధికారిని నియమించి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. ఒకవేళ వార్త నిజమైతే బాద్యులపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కారానికి కృషిచేస్తున్న వార్త దినపత్రిక విలేఖరిని అభినందిస్తూ వెంటనే స్పందించిన జిల్లా వైద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

## హాశిష్ మత్తు మందుతో పోలీసులకు పట్టుబడిన అంతర్ రాష్ట్ర స్మగ్లర్

*వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:*



అతి ప్రమాదకరమైన హాశిష్ మత్తు మందును స్మగ్లింగ్‌కు పాల్ప డుతున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్‌ను మట్టేవాడ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నింధితుడు నుండి సుమారు రూ.4,50,000 విలువైన తొమ్మిది వందల గ్రాముల గంజాయి ఆకుతో తయారు చేసిన హాశిష్ మత్తు పదార్థాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు అంతర్ రాష్ట్ర స్మగ్లర్ కాకినాడా జిల్లా, ఏళేశ్వరం ఎర్రవరంకు చెందిన చింతల వెంకట రాజు అలియాస్ బాబీ, వయసు 34, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థంతో హంట్ రోడ్‌లోని ఏడు మోరిల ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో మట్టేవాడ పోలీసులు తెలంగాణ నార్కోటిక్ అనాలాసిస్ విభాగం అధికారులతో కల్సి మత్తు పదార్థంను విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా నిందితుడి వద్ద నిషేధిత మత్తు పదార్థం హాశిష్ గుర్తించిన పోలీసులు పంచుల సమక్షంలో మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకొని నింధితుడిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## క్రైమ్ కానిస్టేబుల్ మీర్ మహమ్మద్ అలీని సత్కరించిన డిసిపి

*వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:*

వరంగల్ మట్వాడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మీర్ మహమ్మద్ అలీని సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ సెంట్రల్ డిసిపి భారి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన అలీతో పాటు మట్వాడ క్రైమ్ సిబ్బంది డిఎస్ఐ లచ్చయ్య, ఏఎస్ఐ చంద్రమౌళి, కానిస్టేబుళ్లు తిరుపతి, హరినాథ్‌లను వరంగల్ సెంట్రల్ డిసిపి బారితో పాటు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్వాడ సిఐ తుమ్మ గోపీలు అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను అతి తక్కువ సమయంలో పట్టుకోవడంలో కానిస్టేబుల్ అలీ ప్రతిభ కనబరచాడని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. గతంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పలుచోట్ల అంతర్రాష్ట్ర దొంగలు సుమారు రెండున్నర కిలోల బంగారాన్ని చోరీ చేయగా దాన్ని 24 గంటలలో చేదించి ఆ దొంగల గుట్టు రట్టు చేయడంలో కానిస్టేబుల్ అలీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.



# ప్రజల సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి బాధితులకు అండగా ఉంటూ, పిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల నుంచి వచ్చిన 13 మంది పిర్యాదుదారుల నుంచి ఎస్పి ఫిర్యాదులను స్వీకరించి, ఆయా ఫిర్యాదులను సంబందిత పోలీసు స్టేషన్ల అధికారులు సత్వరంగా పరిష్కరించాలని ఎస్పి ఆదేశించారు. పోలీస్ పరిధిలో ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేకంగా



వ్యవ హరిస్తూ శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పి కిరణ్ ఖరే పోలీసు అధికారులను ఆదేశించారు.

# అకాల వర్షాలతో ఆగమవుతున్న రైతన్న

**మొదటి పేజి తరువాయి :**

ఉన్న నీటిని మోటర్ల ద్వారా తూముల్లో పోయించి వరి పంటకు అందించారు. ఎట్టకేలకు పంట చేతికి వచ్చే సమయంలో ఈదురు గాలులతో పాటు వడగండ్ల వర్షాలు రైతులకు షాపంగా మారాయి. కొంతమంది రైతులు యంత్రాలతో వరిని కోయించి కల్లాల వద్ద కుప్పలు పోయగా మరికొంత మంది రైతులు మార్కెట్లో విక్రయించడానికి కుప్పలు పోశారు. వచ్చిపోయే వర్షాలకు రైతులు ధాన్యం తడువకుండా ఉండటానికి పడరాని పాట్లు పడుతున్నారు. డివిజన్‌లోని పాఖాల ఆయకట్టు రైతులు మాదన్నపేట ఆయకట్టు రైతులు వరి ధాన్యాన్ని జాతీయ రహదారులపై ఆరబోసి కుప్పలు వేస్తున్నారు. చేతకొచ్చిన పంటను విక్రయించడానికి రైతులు అష్టకష్టాలు పడుతూనే ఉన్నారు. ప్రతి సంవత్సరం రబి కాలంలో ఈదురు గాలులు అకాల వర్షాలు





రైతులను వెంటాడుతూనే ఉన్నాయి. రెండు సంవత్సరాల క్రితం కురిసిన అకాల వర్షాలకు డివిజన్‌లోని పలు గ్రామాలలో మొక్కజొన్న, మిర్చి పంట భారీగా నష్టపోవడంతో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులను పంటలను పరిశీలించారు. అదేవిధంగా గత సంవత్సరం మార్చి నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు చేతికి రాని పరిస్థితి ఏర్పడటంతో స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ దుగ్గొండి మండలం అడవిరంగాపురం గ్రామాలలో పంటలను పరిశీలించి ఎకరానికి రూపాయలు పదివేలు పంట నష్టపరిహారం అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో డివిజన్‌లో పంట నష్టపోయిన సుమారు 50వేల మందికి నష్టపరిహారం అప్పటి ప్రభుత్వం అందించింది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా వరిపంట చేతికి రాని పరిస్థితులు ఏర్పడ్డాయి. కొంత మంది రైతులు ఇంకా పంటలు కోయాల్సి ఉండగా వచ్చిపోయే వర్షాలకు పంటంతా నేలవారిపోయింది. రైతులకు కనీసం పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తడిచిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. .

# ఓరుగల్లులో క్రికెట్ స్టేడియం

**మొదటి పేజి తరువాయి :**

శిక్షణ శిబిరాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా వరంగల్ ఎల్‌బీ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించి క్రికెట్ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. హెచ్‌సీఏ ఆధ్వర్యంలో ప్రతీ జిల్లాకు ఒక క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. దీనిపై త్వరలో అపెక్స్ కౌన్సిల్ చర్చిస్తామన్నారు. ఈ క్రమంలో ఓరుగల్లులో కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియాన్ని నిర్మించనున్నట్లు ప్రకటించారు. ఇక్కడ రంజీ మ్యాచ్‌లను కూడా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతంలోని ఔత్సాహిక క్రీడాకారులను ప్రొత్సహించేందుకు రాష్ట్రస్థాయి టీ-20 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహి స్తామన్నారు. జిల్లా నుంచి ఒక జట్టును తీసుకుని ఈ పోటీలను నిర్వహించడం వల్ల ప్రతిభ క్రీడాకారులను గుర్తించేందుకు దోహదపడుతుందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ శిక్షణ శిబిరంలో 3,500 మంది ఔత్సాహిక క్రీడాకారులు పాల్గొ న్నారని తెలిపారు. వీరి కోసం రూ.1.50 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు దల్జిత్‌సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, వరంగల్ క్రికెట్



అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌గౌడ్, కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు జమీర్ అహ్మద్, నజీముద్దీన్, బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొగుల అశోక్, పాల్గొన్నారు.









# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

**-ధరలు, స్టాక్ నిలువల పట్టికను నమోదు చేయాలి**

**-మండల వ్యవసాయ అధికారి వాసుదేవారెడ్డి**

*రేగొండ, మే 20, ప్రభాతవార్త*



నకిలీ విత్తనాలు ఎరువులు పురుగు మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి వాసుదేవ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని పురుగుమందుల డీలర్లు, ఫర్టిలైజర్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి డీలర్లకు పలు సూచనలు ట్ నెంబర్ రాసి రైతు సంతకంతో బిల్లు ఇవ్వాలని అన్నారు. రోజువారిగా విత్తన, ఎరువుల, పురుగుమందుల నిల్వలా స్టాక్ ను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. రోజువారిగా ధరల పట్టికను డిస్ప్లే చేయాలని అన్నారు. ఎరువులు కొనుగోలు చేసే రైతుల ఆధార్ నమోదుతో వేలిముద్ర ద్వారా ఈ పాస్ యంత్రం ద్వారా మాత్రమే ఎరువులు అమ్మాలని సూచించారు. డీలర్లకు ఆన్లైన్ లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టం పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. విత్తన చట్టం 1966, ఎరువుల చట్టం 1985, పురుగు మందుల చట్టం 1968 ప్రకారం వ్యాపారం చేయాలని లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు వడ్లకొండ మల్లికార్జున్, డీలర్స్, ఫర్టిలైజర్స్ యజమానులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నిలకు సంబంధించిన ఈవీఎంలను వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములలో భద్రపరచగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తాపట్నాయక్ సోమవారం తనిఖీ చేశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్, పశ్చిమ, శాసనసభ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంట్ రూములలో భద్రపరిచారు. కాగా సాధారణ తనిఖీలలో భాగంగా కలెక్టర్ పరిశీలించి స్ట్రాంగ్ రూముల వదనద భద్రత ఏర్పాట్లు, రికార్డుల నిర్వాహణ, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ, తదితర ఏర్పాట్లను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ తహీల్దార్ విజయ్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## ఎమ్మెల్సీ పోస్టల్ బ్యాలెట్ కోసం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ప్రారంభం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** ఎంఎల్సీ ఎన్నికలు విధులు నిర్వహించే ఉద్యోగ పట్టభద్రులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లా పట్టభద్రుల ఎంఎల్సీ ఉప ఎన్నికల నిర్వహనలో భాగంగా జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంఎల్సీ ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు తమ ఓటు హక్కును బాధ్యతగా ఈ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మేరకు ఎన్నికల విధులు నిర్వహించే పట్టభద్రుల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫార్మ్ -12 ద్వారా ఎన్నికల విధుల ఉత్తర్వుల కాపీతో పాటుగా ఎపిక్ కార్డ్ జిరాక్స్‌ను జత చేసి ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు శంకర్,సిబ్బంది పాల్గొన్నారు.





## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**రఘునాథపల్లి మే 20, ప్రభాతవార్త :** ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రైవేటు వాహనంలో తరలిస్తుండగా మండలంలోని నీడిగొండ వద్ద సోమవారం స్థానిక పోలీసులు పట్టుకోవడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం దుయ్యంబండ తండాకు చెందిన వాంకుడోతు మహేందర్, బుజ్జి ఇద్దరు కలిసి ఎలాంటి అనుమతులు లేకుండా తొర్రూర్ నుంచి మహేంద్ర జీతో, టీజీ 30టీ 0180 నెంబర్ గల వాహణంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తుండగా నీడిగొండ వద్దకు చేరుకోగానే పోలీసులకు అనుమానం కలిగి వాహనాన్ని ఆపి చూడగా అందులో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు వారు గుర్తించారు. దీంతో పోలీసులు పీడీఎస్ బియ్యం తీసుకెళ్తున్న వాహనాన్ని పోలీసు స్టేషన్‌కు తరలించారు. మొత్తం అందులో ఉన్న 16 క్వింటాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న మహేందర్, బుజ్జిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డీ.నరేష్ తెలిపారు.

## రైతు మరణానికి కారణమైన సీనియర్ అసిస్టెంట్ అరెస్టు



**ప్రభాతవార్త, ప్రతినిధి, జనగామ :** బచ్చన్నపేట మండలం పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన రైతు కొమ్మాట రఘుపతి ఆత్మహత్య చేసుకున్న కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడైన సీనియర్ అసిస్టెంట్ కొలిపాక సుమన్‌ను అరెస్టు చేసినట్లు ఎస్సై సతీష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. రైతు కొమ్మాట రఘుపతి ఆత్మహత్య చేసుకున్న కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడైన సీనియర్ అసిస్టెంట్ కొలిపాక సుమన్ ఇన్ని రోజులు పరారీలో ఉన్నాడని సోమవారం అరెస్టు చేయగా అతని వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, రూ.60వేల నగదును సీజ్ చేసి కోర్టులో హాజరుపరిచి మేజిస్ట్రేట్ రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలపై అధికారులతో సమీక్ష

**జనగామ టౌన్, మే20, ప్రభాతవార్త:** జనగామ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 11 కేంద్రాలలో ఈ నెల 24 నుంచి జూన్ 6వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ థియర్ పరీక్షలు, ప్రాక్టికల్ పరీక్షల విషయమై అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. సమావేశంలో కే.ఆంజనేయరాజు, డీఈసీ సభ్యులు ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి

**పాలకుర్తి మే20, ప్రభాతవార్త :** పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం చారిత్రక నేపథ్యం ఉన్న జనగామ జిల్లాకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని తెలంగాణ రజక ఉత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మధార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి రజక వృత్తిదారుల సంఘం మండల ఉపాధ్యక్షుడు గుమ్మడి రాజు పాపయ్య అధ్యక్షత వహించగా మధార్ పాల్గొని మాట్లాడుతూ .. జనగామ ప్రాంత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పుట్టినిల్లు అని అన్నారు. సాయుధ రైతాంగ పోరాటానికి ప్రాణాలు ఎదురొడ్డి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చాకలి ఐలమ్మను గుర్తించి ఐలమ్మ జయంతిని, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని తీర్మానం చేసిందన్నారు. ప్రభుత్వం పరిశీలించి ఐలమ్మ పేరు ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం నాయకులు చిట్యాల వెంకన్న, డా.లొంక మల్లేష్, గుమ్మడి రాజు కొమురయ్య, చిట్యాల మధు, చిట్యాల సంపత్, గుడికందుల రవి, ఏ.సత్తయ్య, జీ.భిక్షం, పీ.సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.





## పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి



**ఎడ్యుకేషన్ కేయు, ప్రభాతవార్త:** కాకతీయ యూనివర్సిటీలో వివిధ విభాగాలలో వారానికి 16 పీరియడ్ల వర్క్ లోడుతో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని ఆరో రోజు సమ్మె కొనసాగింది. అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టరన వై. రాంబాబు మాట్లాడుతూ.. పార్ట్ టైం అధ్యాపకులు చాలీచాలని జీతాలతో పని చేస్తూ ఆరు నెలలకే వచ్చే జీతాలతో పని చేస్తూ ఇటు కుటుంబాన్ని పోషించలేక అటు బయట చెప్పుకోలేక మనోవేదనకు గురైన వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు పార్ట్ టైం అధ్యాపకులు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందకుండా పదవి విరమణ పొందడం దురదృష్టకరమని కొందరు పార్ట్ టైం అధ్యాపకులుగానే మరణిస్తే కనీసం కనుకరించని అధికారులు ఉన్నారని తెలిపారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్టు అధ్యాపకులుగా కన్వర్షన్ చేయాలని ప్రధాన డిమాండ్‌ను గత 13 సంవత్సరాలుగా పోరాడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వారి సమస్యను పరిష్కరించాలని, లేనియెడల ఈ సమ్మె ఇలాగనే కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ సుమంత్, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ దేవోజీ, డాక్టర్ ఫణి, డాక్టర్ నరేందర్, డాక్టర్ కళ్యాణి ప్రియా, డాక్టర్ సంధ్య, డాక్టర్ సురేష్, డాక్టర్ బక్కి శ్రీనివాస్, డాక్టర్ కిరణ్, డాక్టర్ సుధీర్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ రవీందర్, డాక్టర్ జాస్మిన్, డాక్టర్ శ్యాంసుందర్ చారి, డాక్టర్ మయూరి, డాక్టర్ వాణిదేవి, డాక్టర్ సృజన, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

### - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**చంద్రుగొండ, మే 20 - ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాల్లో నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మండలంలోని మహ్మద్‌నగర్‌లో ఇటీవల విద్యుదాఘతానికి గురై బడేమియా అనే వ్యక్తి పూరిల్లు పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కృషి చేస్తానని అన్నారు. తిప్పనపల్లిలో ఇటీవల మృతి చెందిన మైనార్టీ నాయకుడు యూసుఫ్ మియా, చంద్రుగొండలో జర్నలిస్టు తల్లి మృతికి ఆయన సంతాపం తెలిపారు. ఆయన వెంట భోజ్యా నాయక్, గోవిందరెడ్డి, సారేపల్లి శేఖర్, సైదా, రసూల్, లంకా విజయలక్ష్మీ, రుక్మిణి, శంకర్‌లు పాల్గొన్నారు.

## రూ.200 కోసం అన్నపై దాడికి పాల్పడిన సోదరుడు

**పాల్వంచ క్రైం, మే 20 - ప్రభాతవార్త:** సొంత అన్నపై తమ్ముడు దాడి చేసిన ఘటనపై పాల్వంచ రూరల్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పాల్వంచ మండలం నాగారం కాలనీకి చెందిన నరుకుడు దుర్గాప్రసాద్ తన తమ్ముడు పెద్దిరాజుకు రూ.200 బాకీ పడ్డాడు. మదనయం సేవించిన పెద్దిరాజు తన అన్నను డబ్బులు ఇవ్వమని అడగ్గా దుర్గాప్రసాద్ ప్రస్తుతం తన వద్ద లేవని, తర్వాత ఇస్తానని చెప్పాడు. కానీ మద్యం మత్తులో ఉన్న పెద్దిరాజు కర్రతో అన్నపై దాడి చేయగా దుర్గాప్రసాద్ తలకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స తీసుకున్న అనంతరం దురాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్సై శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# స్థానిక ఎన్నికలలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలి

*నర్సంపేట, మే 20, ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలని మెపా సంఘం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి అన్నారు. నర్సంపేట డివిజన్‌లోని కార్యాలయంలో జరిగిన సమవేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల జనాభా అధికంగా ఉన్నందు వలన వివిధ పార్టీల్లో కష్టపడి పనిచేసునతన్న ముదిరాజ్‌లకు ఆయా పార్టీల్లో రానున్న స్థానిక ఎన్నికలలో టికెట్స్ ఇవ్వాలని అన్నారు. నఅంతరం జిల్లా ప్రధాన కారనయదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నర్సంపేట డివిజన్ నాయకుల కృషి అద్భుతంగా ఉందని రానున్న కాలంలో ఈ డివిజన్‌లో అన్ని ముదిరాజ్ సంఘాల నాయకులను కలుపుకొని ముందుకు వెళతామని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మనబోయిన అశోక్, మెపా డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, దోని, చేరాలు, బూసాని రమేష్, నేదురు రాజేందర్, మోటం రవి, నాయిని వేణు, రాజమౌళి, ఒరుగంటి కుమారస్వామిలు పాల్గొన్నారు.

# గూడుకోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలి

*నల్లబెల్లి, మే 20, ప్రభాతవార్త*



ఇటీవల వీచిన భారీ గాడుపు దుమారంతో పాటు అకాల వర్షాలతో పూర్తిగా ఇండ్లు దెబ్బతిని గూడును కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజేష్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళితసంఘాల నాయకులు, బట్టు సాంబయ్య బొట్ల నరేష్‌లు మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు గుండ్లపహాడ్, మేడపల్లి, రాంపూర్, కొండాపూర్, మూడుచెక్కలపల్లి గ్రామాలలో గాడుపు దుమారంతో పాటు అకాల వర్షాలతో ఇండ్ల పైకప్పులు, ఇండ్లు, నేలమట్టం కావడంతో బాదితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆ బాధిత కుటుంబాలకు తక్షణ విపత్తు సహాయంగా జిల్లా కలెక్టర్ ద్వారా అదజేయడంతో పాటు ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి త్వరితగతిన నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలియజేశారు.

# రాకేష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

*చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ బలపర్చిన గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపిపి అశోక్ అన్నారు. సోమవారం కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వంద రోజుల్లో నిరుద్యోగులకు నిరుద్యోగబృతి, డీఎస్సి నోటిఫికేషన్, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వటంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీపై గర్జించి ప్రశ్నించే గుణం కలిగిన వ్యక్తన్నారు. పట్టభద్రులు అధిక మెజార్టీతో రాకేష్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బుర్రి తిరుపతి, మాజీ సర్పంచ్ బోడ భద్దునాయక్, మండల నాయకులు మహేందర్‌రెడ్డి, రమేష్‌నాయక్, సతీష్, శ్రీధర్‌రెడినడ, వార్డు మెంబర్లు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


*చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త*



పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల మండల కోఆర్డినేటర్ యాకయ్య, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలోని పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో మరెన్నో సంక్షేమ పథకాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. అందుకోసం యువకుడు, మేదావి అయిన తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో ఉన్నారన్నారు. ఇందుకు యువకులు, విద్యావేత్తలు, మేదావులు, ముందుకు వచ్చి మల్లన్నకు అండగా నిలిచి పెద్దల సభకు పంపించాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి సదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, బొంత శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్, వీరయ్య, కుండె కుమారస్వామి, వెంకన్న, జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొలంలోనే మొలకెత్తిన వరిధాన్యం రైతు ఆందోళన

*చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త*



పంట పొలంలోనే వరిధాన్యం మొలకెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్న సంఘటన మండలంలోని జోజిపేటతో పాటు తదితర గ్రామాల్లో నెలకొంది. జోజిపేట గ్రామంలో ఈ ఏడాది శోభన్‌బాబు అనే రైతు ఐదెకురాల్లో వరి పంట సాగు చేశాడన్నారు. వరిపంట ఏపుగా ఎదిగా చేతికందే దశకు వచ్చిందన్నారు. అకాల భారీ వర్షాలతో పంట దెబ్బతిని నేలకొరిగిపోయిందన్నారు. పొలం వరకు దారి సరిగ్గాలేక యంత్రాలు దొరక పోవడంతో వరి పంట పూర్తిగా నీటి ముంపుకు గురైందన్నారు. పంట పొలం వద్ద పోయిన రైతు పంటను చూసి కన్నీరు పెట్టుకున్నారు. ఆరుగాలం పండించి సాగుచేసిన వరిపంట ఇలా చేతికందకుండానే వర్షంతో మొలకెత్తి నష్టపోయామన్నారు. వరి పంట కోయలేక ధాన్యం అమ్ముకోలేని దుస్థితి నెలకొందన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు. కనీసం పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదన్నారు. పంట పొలాల వద్దకు దారి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇలానే మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం మొలకెత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి తడిచిన మొలకెత్తిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# తిమ్మంపేట కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

*దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త*



మండలంలోని తిమ్మంపేట కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడు రొట్టె రమేష్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఆ పార్టీ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి కొలిపాక భాస్కర్, ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్, బైరి నిరంజన్‌రెడ్డి, పొనగండ్ల చిరంజీవి, కోశాధికారి దండు శంకర్, సహాయ కార్యదర్శి మచ్చిక కిరణ్, ప్రచార కార్యదర్శి కొలిపాక భాస్కర్, కమిటీ సభ్యులు నవీన్, దండు సదయ్య, సుమన్, మామునూరి నవీన్, రాజేందర్‌రెడ్డి, దొనపాటి భరత్‌రెడ్డి, బైరి సంతోష్, అశోక్, సాంబయ్య, సౌడారపు రవి, సౌడారపు రామ్మూర్తిలను ఎన్నుకున్నారు. ఈ కమిటి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సౌడారపు బాలయ్య, సూరారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

# రెండో వార్డులో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

*నర్సంపేట, మే 20, ప్రభాతవార్త*



ఈ నెల 27వ తేదిన జరుగబోయే నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యూయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి గెలుపు కోసం పట్టణంలోని రెండో వార్డులో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏనుగుల రాకేష్‌రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని వారు అభ్యర్థులను కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బధ్యులు బండి రమేష్, పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పట్టణ నాయకులు బీరం నాగిరెడ్డి, 148వ బూత్ కన్వీనర్ దేవోజు హేమంత్, 14వ వార్డు అధ్యక్షులు నాయిని వేణు, 24వ వార్డు అధ్యక్షులు పెరుమాండ్ల రవి, 149వ బూత్ కన్వీనర్ బొల్లపల్లి కమల్, పల్నాటి సందీప్, రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల వేడుకలలో వైభవంగా సాగిన సుదర్శన నరసింహహోమం

*నర్సంపేట, మే 20, ప్రభాతవార్త*



స్థానిక నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి అధ్యాయన ఉత్సవం బ్రహ్మోత్సవ కార్యక్రమం ముగింపు రోజు సోమవారం ఉదయం ఆలయం చైర్మన్ గందం నరేందర్ గుప్తా ఆధ్వర్యలో నిత్య అర్చకులు ఆరుట్ల వెంకటచార్యులు శ్రీధర్, ఆచార్యుల బృందం పూజ నిర్వహణలో, సుప్రభాత సేవలో సుదర్శన నరసింహహోమం, 9 హోమగుండాల ఏర్పాటులో 27 మంది దంపతుల గంట లక్ష్మారెడ్డి శ్రీలత, బొమ్మనేని నారాయణరెడ్డి, నాగరాణి, పొన్నం రాజేష్, శ్రీలత, గుండబోయిన రామచందర్, నీరజ, బురుగు రాజేంద్రప్రసాద్, రాధిక, యంవి.శ్రీకార్, అనూష పాలాయి శ్రీనివాస్ అమరావతి, శ్యామ్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లిలో గొర్రెలు దొంగతనం

*దుగ్గొండి, మే 20, ప్రభాతవార్త*

మండలంలోని బండారుపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారు జామున గొర్రెలు దొంగతనం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన బత్తుల చందు తన గొర్రెలను పక్కన ఉన్న పాకలో నిద్రిస్తున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి నాలుగు గొర్రెలను ఎత్తుకెళ్లారన్నారు. కాగా గోపాలపురం గ్రామంలో కూడా గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించారన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# క్రీడల వల్ల శరీరకంగా మానసికంగా ధృడంగా తయారవుతారు

**-జిల్లా యువజన,**

**క్రీడల అధికారి రఘు**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

క్రీడల వల్ల శరీరకంగా మానసికంగా ధ్రుడంగా తయారవుతారని జిల్లా యువజన, క్రీడల అధికారి రఘు అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిర్వహిస్తున్నటువంటి తైక్వాండో సమ్మర్ కోచింగ్ క్యాంపును జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రఘు పరిశీలించి క్రీడా కారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ... క్రీడల వల్ల శరీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు రకాల క్రీడాకారులకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు యువత సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సమ్మర్ కోచింగ్ క్యాంపులలో శిక్షణ పొంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేలో ఇండియా కబడ్డీ కోచ్ శ్రీనివాస్, తైక్వాండో డిస్ట్రిక్ కోచ్ కె. దిలీప్ కుమార్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మృతి చెందిన స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

రేగొండ, మే 20, ప్రభాతవార్త



మృతి చెందిన స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. గోరి కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన కల్ల సృజన ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. ఆమెతో కలిసి పదవ తరగతి చదివిన తన స్నేహితులు ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. తమవంతుగా రూపాయలు 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గతంలో కూడా సృజన ఆరోగ్య సమస్యలను కోల్పోవడానికి 50,000 ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. సృజన పిల్లల చదువు కోసం కృషి చేస్తామని తెలిపారు. అనారోగ్యంతో తమ తోటి స్నేహితురాలు సృజన మరణించడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శంకర్, పల్లెబోయిన నవీన్, నెల్లి ప్రశాంత్, బోడకుంట్ల కృష్ణ, కర్నే చిరంజీవి, నంది విజయ్, గజ్జి నాగరాజు, కుడ్లె నరసింగం, పెర్వల ప్రభాకర్, కట్ల రమేష్, సాదు సుదర్శన్, బొమ్మ కంటి సతీష్, పుట్ట రమేష్, వనం చంద్రమౌళి, సూరం కళ్యాణి, దాసరి కళ్యాణి, బోడకుంట్ల హరిత, ఆవుల మాధవి, బట్టు సరిత తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ, మే 20, ప్రభాతవార్త



ఆపదలో ఉన్న స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన సుభద్ర ఐలయ్య దంపతుల కుమారుడు జయంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా సుభద్ర తో కలిసి 1996-97 సంవత్సరంలో చిట్యాల మండల కేంద్రంలో చదివిన తన తోటి స్నేహితులు ఆపదలో ఉందని తెలుసుకొని ఆర్థిక సాయం చేసి ఆదుకొన్నారు. సోమవారం దమ్మన్నపేట గ్రామంలో ఉన్న సుభద్ర ను పరామర్శించి 81,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శ్రీనివాస్, శ్రీధర్, సమ్మయ్య, వేణు, వెంకట్, సువిధ, సతీష్, రాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రచారం

రేగొండ, మే 20, ప్రభాతవార్త



రేగొండ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు కొంకాల మోహన్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కాగా సోమ వారం మండలంలోని జగ్గయ్యపేట, సుల్తాన్పూర్, గోరి కొత్తపల్లి గ్రామాలలో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. 48 నంబర్ మీద మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లను కోరారు.

## మారని వ్యవస్థ చిన్న కార్యాలయాల్లోనే పెద్ద తప్పులు

**-కమలాపూర్‌లో తహసిల్దార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు సరైనవే..**

**-పీపీ ఇండియా నాయకులు గడ్డం రఘు**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు గడ్డం రఘు మాట్లాడుతూ.. కమలాపూర్ మండలంలో రైతు వద్ద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ భూమి చేయుట కోసం రూ.6వేలు లంచం అడిగిన తహసిల్దార్ మాధవిపై ఏసీబీ అధికారులు దాడులు సరైనవేనని రైతుకు న్యాయం చేసే వరకు పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున న్యాయం చేస్తామని గడ్డం రఘు అన్నారు. వారు మాట్లాడుతూ.. తహసిల్దార్ ఎంపీడీవో కార్యాలయాల్లో చదువు రాని కార్మిక కర్షక రైతుల వద్ద నుండి అధిక మొత్తములో లంచాలు గుంజుతూ అవి కట్టక ఎప్పటికీ వెయ్యిల సంఖ్యలో వ్యవసాయ కూలీ రైతులు నష్టం పోతున్నారని, లంచాలు చూపిస్తేనే పట్టాలు ఎక్కిస్తూ నాన ఇబ్బందికి గురి చేస్తూ తహసిల్దార్ కార్యాలయంలో చెప్పులు అరిగేలా తిప్పుతూ చిన్న ఉద్యోగం నుండి పెద్ద ఉద్యోగం వరకు లంచాలు ఇవ్వానిదే రైతులు పట్టాలు పొందాలేక పోతున్నారని పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర నాయకులు గడ్డం రఘు ఆవేదన వ్యక్తం చేశారు. అతి పేదరికంలో ఉన్న నేను నా తండ్రి సంపాదించిన వ్యవసాయ భూమి కబ్జాకు గురైందని 15 ఏండ్ల నుండి మూర్లు ఆఫీసుల చుట్టూ తిరిగిన ఫలితం లేక పోయిందని, పోలీస్‌స్టేషన్లు, తహసిల్దార్‌లు నా సమస్యను తెలలేక రెక్కాడితే డొక్క నిండని స్థితిలో ఉన్న నా కుటుంబం లంచాలు ఇచ్చుటకు నా తండ్రి దగ్గర నా దగ్గర డబ్బు లేక దాదాపు 6 ఎకరాల భూమి కబ్జాకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కమలపూర్ మండలంలో జరిగిన తహసిల్దార్‌పై ఎసిపి దాడులు న్యాయ సంబంధమేనని రైతు యొక్క ఆవేదన వ్యక్తం చేస్తూ లంచాలు తీసుకోవడం ఇవ్వడం నేరమేనని, కార్యాలయాల్లో మళ్లీ పునరావృతం కాకుండా చూసి ఇలాంటి సంఘటనలు ప్రతి కార్యాలయాలో ఏసీబీ అధికారులు దాడులు చేయాలని, ఏసీబీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపినట్లు సమావేశంలో గడ్డం రఘు ఈ సందర్భంగా తెలియజేశారు.

## పర్ణశాలలో ఆటో యూనియన్ ఏర్పాటు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల గ్రామంలో శ్రీసీతారామ చంద్రస్వామి ఆటో యూనియన్ అడ్డాను సోమవారం నియమించారు. ఆటో యూనియన్ నాయకులు సమావేశం ఏర్పాట్లు చేసుకుని యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా పానుగంటి శ్రీనివాస్‌గౌడ్, సంతరపల్లి నాగేశ్వరరావులతో పాటు ఉపాధ్యక్షుడిగా పిల్లి సుబ్రహ్మణ్యం మరికొంతమంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు అనేకమంది యాత్రికులు, భక్తులు వస్తున్నారని, వారిని స్వామి వారి దర్శనం అనంతరం తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చేందుకు ఆటో యూనియన్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

## దివ్యాంగురాలు పై దాడిని ఖండిస్తున్నాం

**-జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్**

మల్హర్‌రావు, మే 20, ప్రభాతవార్త



మండలంలోని రుద్రారం గ్రామములో గత కొన్ని సంవత్సరాల క్రితం జీవనోపాధి కోసం గ్రామానికి వచ్చిన చిన్నబెల్లి సాంబయ్య మరియు ఆయన భార్యలు రాజేశ్వరి, రమాదేవి కుటుంబం కొత్త రుద్రారం గ్రామంలో స్థిరపడి నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో చిన్న భార్య రమాదేవికి పుట్టుకతో వికలాంగురాలు అయినా చిన్నబెల్లి పల్లవి జన్మించింది. గత కొంత కాలం క్రితం సాంబయ్య మరణించగా ఆయన కుటుంబం పూసవేర్ల కులవృత్తిని నిర్వహిస్తూ జీవనం గడుపుతున్నారు. అయితే వాళ్ల నివాసం ఉండే స్థలం మాది అంటూ కొంతమంది వ్యక్తులు వచ్చి దివ్యాంగురాలైన పల్లవిని బెదిరించడం మొదలుపెట్టారు. ఇటీవల ఏటూరు నాగారంలో నివాసం ఉండే వీరు సమీప బంధువు మరణించగా కుటుంబ సభ్యులతో కలిసి పల్లవి అక్కడికి వెళ్ళింది. తిరిగి వచ్చేసరికి ఆమె నివాసం ఉండే ఇంటిని పూర్తిగా ధ్వంసం చేయడం జరిగిందని ఇట్టి విషయాన్ని కొయ్యూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఇట్టి విషయంపై స్పందించిన భూపాలపల్లి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ నిరుపేద రాలైన పల్లవికి నిలువ నీడ లేకుండా చేసిన దొరల అహంకారంపై మండిపడ్డారు. ఇట్టి విషయంపై అధికారులు స్పందించి పల్లవికి న్యాయం చేయాలని లేని పక్షంలో ఉన్నత అధికారుల కార్యాలయాల ముందు వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## తెలంగాణ బీసి ప్రజా సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడిగా అక్కినవేని సుమన్

మల్హర్‌రావు, మే 20, ప్రభాతవార్త

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన అక్కినవేని సమన్ ను తెలంగాణ బిసి ప్రజా సంఘం జిల్లా యూత్ అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. వివరాల్లోకి వెళ్తే రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ రాష్ట్ర కన్వీనర్ బండాకి దేవేందర్, రాష్ట్ర అధ్యక్షుడు భరత్ మాట్లాడుతూ...అక్కినవేని సుమన్ ముదిరాజ్ నియమించి జిల్లా బిసి డిక్లరేషన్ వచ్చే వరకు నిరంతర పోరాటం చేయాలని పిలుపునిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి ప్రజా సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా యూత్ అధ్యక్షుడు ఆవునూరి సతీష్, ఉమ్మడి జిల్లా నాయకులు బెజ్జాల కోటి, చీదర్ల రవి, బత్తిని వెంకటేష్, భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొజ్జం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పదవి ప్రజాసేవా కోసం .. ఉపాధి పని కుటుంబ పోషణ కోసం

**-ఉపాధి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న దుమ్ముగూడెం మాజీ సర్పంచ్**

**-ఏజెన్సీలోని ఎంతోమంది ప్రజాప్రతినిధులు ప్రజా సేవకు ముందుకు**

**-పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న దుమ్ముగూడెం మాజీ సర్పంచ్ మడి రాజేష్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధిగా గెలుపొంది ఎంతోమంది ఏజెన్సీలోని ప్రజా సేవ కోసం పదవిలోకి వచ్చి పదవి చేస్తుండగా తమ కుటుంబ పోషణ కోసం వ్యవసాయం, కూలీ పని, ఉపాధి పనులు చేస్తూ జీవిస్తున్నారు. ఆ కోవకు చెందిన వాడే దుమ్ముగూడెం మాజీ సర్పంచ్ మడి రాజేష్. గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సీపీయం పార్టీ తరుపున దుమ్ముగూడెం సర్పంచ్‌గా ఎన్నికై ఐదేండ్ల పాటు సర్పంచ్‌గా కొనసాగి తన పదవి కాలం పూర్తి అయిన తరువాత ఉపాధి పనులు చేస్తూ ప్రభాతవార్తకు కనపడ్డాడు. దీంతో ప్రభాతవార్త ఆయనను పలకరించగా ప్రజా సేవ కోసం సర్పంచ్ పదవిని చేపట్టానని, ఎప్పటిలాగానే తమ కుటుంబ పోషణ కోసం ఉపాధి పనులు



చేస్తున్నానని తెలిపాడు. ఏజెన్సీలోని ఎంతో మంది ప్రజాప్రతినిధులు ధనార్జనే ధ్యేయంగా కాకుండా ప్రజా సేవ చేస్తూ తమ కుటుంబ పోషణ కోసం వ్యవసాయ కూలీలుగా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మైదాన ప్రాంతంలోని ప్రజాప్రతినిధులతో పోలిస్తే ఏజెన్సీలో ఐదేండ్ల పాటు పదవికాలం చేసి పదవి కాలం పూర్తి అయిన తరువాత ఎంతోమంది ప్రజాప్రతినిధులు, వ్యవసాయ పనులు చేస్తూ మైదాన ప్రాంతంలోని వారికి భిన్నంగా జీవనం సాగిస్తుంటారు. లక్షలు వెచ్చించి ప్రజాప్రతినిధిగా గెలవాలని ఆశించే ప్రజాప్రతినిధులు నేటి కాలంలో ఉండగా .. అందుకు భిన్నంగా ఏజెన్సీలోని ప్రజాప్రతినిధుల పరిస్థితి ఉంది. చిన్నవయస్సులోనే తండ్రిని కోల్పోయిన దుమ్ముగూడెం మాజీ సర్పంచ్ మడి రాజేష్ డిగ్రీ వరకు చదువుకుని తన కుటుంబ పోషణ కోసం తల్లికి అండగా ఉంటూ పలు దుకాణాల్లో పని చేసేవాడు. గత సర్పంచ్ ఎన్నికల్లో సీపీయం పార్టీ విద్యావంతుడైన మడి రాజేష్‌ను తమ పార్టీ తరుపున దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పోటీలో నిలబెట్టింది. ప్రజలు అతన్ని ఆదరించి సర్పంచ్‌గా గెలిపించుకున్నారు. ఒకప్పుడు ఎంతో ప్రసిద్ధిగాంచిన దుమ్ముగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్‌లుగా అనేకమంది రాజకీయ యోధులు, కురువృద్ధులు ఆ పదవిని చేపట్టి ఒకప్పుడు మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న దుమ్ముగూడెంకు వన్నె తెచ్చారు. యువకుడైన రాజేష్ సర్పంచ్‌గా ఎన్నికైన తరువాత గ్రామపంచాయతీల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టి అందరి మన్ననలు పొందాడు. ఒక పక్క పంచాయతీ పదవి చేస్తుండగానే కుటుంబపోషణ కోసం శ్రమనే నమ్ముకుని కుటుంబానికి అండగా నిలిచాడు.

**-పార్టీ అవకాశం ఇస్తే మళ్ళీ పోటీలో నిలపడతా ...**

వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో సీపీయం పార్టీ మరొకసారి దుమ్ముగూడెం గ్రామపంచాయతీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తే ఎన్నికల పోటీలో నిలబడతానని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు. ప్రజల ఆశీస్సులు మిండుగా ఉన్నాయని ప్రజలకు తాను సర్పంచ్‌గా పనిచేసిన ఐదు సంవత్సరాల పదవికాలంలో ఎన్నో మంచి పనులు చేపట్టానని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశాడు. ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ పదవి అంటే ధనార్జనే కాకుండా ప్రజలకు సేవ చేసి ప్రజల మన్ననలు పొందడానికి ఇదొక గొప్ప అవకాశం అని ఆయన ఈ సందర్భంగా ప్రభాతవార్తకు తెలిపాడు. ఏదిఏమైనా నేటి కాలంలో లక్షలు వెచ్చించి ప్రజాప్రతినిధులుగా పదవి పొందాలని ఆశించే వారికి భిన్నంగా ఏజెన్సీలోని పలువురు ప్రజాప్రతినిధులు ప్రజాసేవలో నిమగ్నమై మంచి పేరును సంపాదించుకోవడం ఆదర్శనీయం.

## పట్టుదల కృషి విజయాన్ని సాధిస్తాయి

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

యువత పట్టుదల కృషి కనపరిస్తే తాము అనుకున్న విజయాలు సాధించవచ్చునని, జీవితంలో తమ లక్ష్యాన్ని చేరవచ్చునని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. కొమరం భీం క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు దుమ్ముగూడెం మండలం గోవిందాపురం గ్రామంలో సోమవారం జరిగాయి. ఫైనల్‌కు చేరిన చిన్నబండిరేవు, డీ.కొత్తూరు గ్రామాల మధ్య మ్యాచ్ కొనసాగగా .. చిన్నబండిరేవు క్రికెట్ టీం ప్రథమ స్థానంలో నిలిచింది. రెండవ స్థానాన్ని డీ.కొత్తూరు. మూడవ స్థానాన్ని దేవరపల్లి, నాలుగవ స్థానాన్ని పెద్దబండిరేవు టీంలు కైవసం చేసుకున్నాయి. విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... యువకులు విద్య, క్రీడల్లో రాణించాలని, తమ లక్ష్యాలను చేరుకోవాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరూ పట్టుదలతో తమ విజయాలను సాధించాలని ఈ సందర్భంగా ఈయన క్రీడాకారులకు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు తెల్లం హరికృష్ణ, నక్కా కృష్ణ, ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీటీసీ తెల్లం భీమరాజు, మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి, కొమరం భీమ్ క్రికెట్ మేనేజ్‌మెంట్ సభ్యులు జానకిరామ్, శ్రీధర్, బెనర్జీ, సత్యనారాయణ, నగేష్, సందీప్, అరవింద్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

**-రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



సినీ హీరో జూనియర్ ఎన్‌టీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం పట్టణంలోని అభిమానులు తలసేమియా, సికిల్‌సెట్ అనీమియా వ్యాధితో బాధపడుతున్న వారి కోసం రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు ఐదుగురు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ .. రక్తదానం, ప్రాణదానంతో సమానమని అన్నారు. రక్తదాలను శాలువాతో సన్మానించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. ఆరోగ్యంగా ఉన్న యువత విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మెడికల్ ఆఫీసర్ డా.ఏ.చంద్రప్రసాద్, రెడ్‌క్రాస్ స్టేట్ ఈసీ మెంబర్ సూర్యనారాయణ, మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఏర్పుల వెంకన్న, సతీష్, రవి, కృష్ణ, మహేష్, కిరణ్, శ్రీను, గురవయ్య, బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్స్ ఆదినారాయణ, రవికుమార్, పార్ధసారధి, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## సుందరయ్య సేవలు మరువలేనివి

*మరిపెడ,మే20,ప్రభాతవార్త*



పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మరువలేనివని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య అన్నారు. సుందరయ్య 39వ వర్ధంతి వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని బాలిని ధర్మారం, తండ ధర్మారం గ్రామాల్లో ఉపాధి పని ప్రదేశాల్లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి ప్రభుత్వం 10సంవత్సరాల కాలంలో ఉపాధి చట్టానికి బడ్జెట్‌లో నిధులు తగ్గించి అనేక సవరణలు చేసి నిర్వీర్యం చేసిందన్నారు. ఉపాధిహామి చట్టాని పరిరక్షించేందుకు మే 31న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బాణాల రాజన్న, సంఘం అధ్యక్షుడు కుమ్మరికుంట్ల వెంకన్న, శోభన్, నాయకులు వెంకట్‌రెడ్డి, గోలి గోపయ్య, పిచ్చయ్య, అర్జున్, నాగమణి, పిచ్చమ్మ, నరసింహ, బాల్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయ అటెండర్ అనారోగ్యంతో మృతి

*బయ్యారం,మే20,ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న కొంపెల్లి అంజమ్మ(58) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. దీంతో మండలంలోని పలు రాజకీయ పోఆల నాయకులు, ఎంపిడివో కార్యాలయ సిబ్బంది, మృతురాలి బందువులు, పలువురు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## బిపిన్ చంద్రపాల్ జీవితం స్ఫూర్తిదాయకం

**-ఆర్ఎస్ఎస్ కార్యవాహక్ రామచందర్‌రావు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే20,ప్రభాతవార్త*

దేశ స్వాతంత్ర్య పోరాటంలో నాటి బ్రిటిష్ సేనలతో పోరాడిన యోధుడు, వందే మాతరం ఉద్యమ సారథి బిపిన్ చంద్రపాల్ జీవితం స్ఫూర్తిదాయకమని ఆర్ఎస్ఎస్ కార్యవాహక్ చేకూరి రామచందర్‌రావు అన్నారు. బిపిన్ చంద్రపాల్ 92వ వర్ధంతి సందర్భంగా సోమవారం నేతాజి సేవాసమితి అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నేటి యువత నాటి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కుదురుపాక వివేక్, వివి నాగేందర్, దామోదర్‌రెడ్డి, దేవెందర్‌రెడ్డి, మనోజ్ పురోహిత్, సుదర్శనం, రఘు, రాజు, శోభన్‌బాబు, లక్ష్మినారాయణ, వెంకట రమణారెడ్డి, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక దందాకోసమే కండువాలు మార్చుకుంటున్నారు : బిఆర్ఎస్



నెల్లికుదురు, మే 19, ప్రభాతవార్త
మండలంలో అక్రమ ఇసుక దందా కోసమే కొందరు స్వార్థపరులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పార్టీ కండువాలు మార్చుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీనప్‌రావుతోపాటు పలువురు పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండలంలోని ఆకేరువాగు పరివాహాక ప్రాంతాలైన నెల్లికుదురు, బ్రాహ్మణకొత్తపల్లి, ఎర్రబెల్లిగూడెం, మెచరాజుపల్లి, మునిగలవీడు, భగ్నాతండాల గుండా నిత్యం అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. ఈ తరలించే క్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారివైతే ట్రాక్టర్లను అధికారులు పట్టుకుని సంభందిత ఠానాల్లోనే 6నెలలైనా వదలం లేదని, అదే కాంగ్రెస్ పార్టీ వారి ట్రాక్టర్లు పట్టుకుంటే మాత్రం 24గంటలోపు గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్లను వదిలేస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో నిత్యం అక్రమంగా ఇసుక తరలించే వారు ఇసుకదందాను చేసుకోవడం కోసం, తన ట్రాక్టర్లను ఎవ్వరు పట్టుకోకుండా ఉండటం కోసం పార్టీ కండువాలు మార్చుకునేలా కాంగ్రెస్ వారు ప్రోత్స హించడం, ట్రాక్టర్ల వారు కండువాలు కప్పుకోవడం జరుగుతుందని, అంతేకానీ కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛంధంగా ఎవ్వరు పోవడం లేదన్నారు. అధికారుల అండతోనే ఇసుకదందా నడుస్తుందని, ఓ విదంగా కాంగ్రెస్ పార్టీలోకి అధికారులే పంపించడం జరుగుతున్నట్లు భావించాల్సి వస్తుందన్నారు. అధికారుల పనితీరు మార్చుకోకపోతే అక్రమ ఇసుక రవాణాపై ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాసం రమేష్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, బోజ్యానాయక్, కొమ్ము అనీల్, బత్తిని అనీల్, వెన్నాకుల శ్రీనివాస్, బొల్లు మురళి, బీముడు, మంద అశోక్, మాన్‌సింగ్ పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మధిన వేడుక



నెల్లికుదురు, మే 20, ప్రభాతవార్త
మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణుల మద్య మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సోమారం ఘనంగా జన్మధిన కేక్‌ను కట్‌చేసి, మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, నాయకులు కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, పులి రామచంద్రు, బత్తిని అనీల్, కొమ్ము అనీల్, బిక్కు నాయక్, బోజ్యా నాయక్, వెన్నాకుల శ్రీనివాస్, మంద అశోక్, బొల్లు మురళి, కారం ప్రశాంత్, బీముడు, ఆదిరెడ్డి, సలుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యుటి డిఎంఅండ్‌ఎచ్‌ఓ ఆకస్మీక తనిఖీ

ఇనుగుర్తి, మే 19, ప్రభాతవార్త
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతోపాటు మండలంలోని అయ్యగారిపల్లి సబ్‌సెంటర్‌ను డిప్యుటి డిఎంఅండ్‌ఎచ్‌ఓ డాక్టర్ అంబరీష్ సోమవారం సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్, కమ్యూనిటీ అధికారి కృష్ణార్జునలతో కలిసి ఆకస్మీకంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీలో బాగంగా అస్పత్రి నిర్వహాణ రిజిస్టర్‌లను పరిశీలించడంతోపాటు ప్రతిరోజు సిబ్బంది అస్పత్రికి వచ్చిన రోగులకు అందుబాటులో ఉండి తగిన వైద్యం అందించాలని పలు సూచనలు చేశారు. అస్పత్రిలో సుఖప్రసవాలు జరిగే విదంగా గర్బినీలకు అశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు అందరు కలిసి అవగాహాణ కల్పించి ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషిచేయాలని, వేసివికాలం ఐనందున ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్‌ల సురేష్, ఎచ్ఈఓ బిక్షపతి, ఎస్ఎస్ఓ హరిత, ఏఎన్ఎంలు, అశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిక చేయబడిన అమ్మ ఆదర్శ పాఠశాల సందర్శన



నర్సింహులపేట, మే 19, ప్రభాతవార్త
మండలంలో ఎంపిక చేయబడిన అమ్మ ఆదర్శ పాఠశాలలను స్థానిక ఎంపిడిఓ శ్రీను సందర్శించారు. సోమవారం మండలంలోని వస్రాంతండ, లాలితండ, పూసల తండ, ఇల్లందకుంట తండ, బొడ్డితండ ప్రాథమిక పాఠశాలతోపాటు ముంగిమడుగు, ఆజ్మీరతండల ప్రాథమికోన్నత పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను ఈ నెల 30లోపు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు శేషుకుమార్, నాగేశ్వర్‌రావు, సిసి సత్యనారాయణ, నర్సయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకకు మద్దతు ఇవ్వండి

దంతాలపెల్లి, మే 20, ప్రభాతవార్త



రాబోవు వరంగల్..నల్గొండ..ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ, వామనక్షాలు బలపరుస్తున్న ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మద్దతుతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ రూరల్ విభాగం మండల అధ్యక్షులు ఆవుల సురేష్ యాదవ్ తెలిపారు. సోమవారం ఈ మేరకు తీన్మార్ మల్లన్నకు మద్దతుగా ఎమ్మెల్సీ ఓటర్లను కలుసుకుంటూ మద్దతు ఇవ్వాలని అభ్యర్ధించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



చంద్రుగొండ, మే 20 – ప్రభాతవార్త:
మండల కేంద్రమైన చంద్రుగొండలో ఆంధ్రప్రభ విలేఖరి మునగల కోటాచారి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆయన నివాసానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ వెళ్లి సంతాపం తెలిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయి ప్రారంభోత్సవాలు, ఆశీర్వాదాలు

కల్లూరు, మే 20, ప్రభాతవార్త
సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కల్లూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పరిధిలోని రఘునాథ బంజర్ గ్రామ ఉప సర్పంచ్ ఖమ్మంపాటి లక్ష్మణరావు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వారి అనుచరులతో ఎమ్మెల్యే రాగమయి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని రాగమయి సాదరంగా ఆహ్వానించారు. అలాగే కల్లూరులో మెయిన్ రోడ్డులో షేక్ జమాల్‌పాషా షా షవర్మ గ్రిల్ హౌస్ నూతన షాప్‌ను రాగమయి ప్రారంభించారు. అలాగే మధిర రోడ్డులో బొడ్డు పుల్లయ్య, సత్యవతి కుమారుడు స్టాలిన్, కృపారాణి వివాహా వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.



## మతిస్దితిమితం లేని మహిళను ఇంటికి చేర్చిన పోలీసులు



నర్సింహులపేట, మే 19, ప్రభాతవార్త
గత రెండు రోజులుగా మతిస్థిమితం లేకుండా పిచ్చిగా తిరుగుతున్న మహిళలను సోమవారం పోలీసులు చేరదీసి అమహిళా ఇంటికి చేర్చి బంధవులకు అప్పగించిన మానవీయ ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.....మహాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన మామిడాల భారతి తాను కొంత కాలంగా మతిస్థిమితం కోల్పోయి ఇంట్లో నుండి బయటకు వెళ్తుంది, కానీ ఎటు వెళ్తుంతో తనకే తెలియని పరిస్థితిలో ఉంది, ఈ క్రమంలో మండలానికి వచ్చి మండల కేంద్రంలో పిచ్చిపిచ్చిగా తిరుగుతన్నదని 100కు కాల్ రావడంతో భ్లూకోర్టు పోలీసు రమేష్ స్పందించి ఆమే చిరునామ తెలుసుని ఇంటికి చేర్చిన నేపద్యంలో పలువురు అభినందిస్తున్నారు.

## వికలాంగురాలికి వీల్‌చైర్ అందజేత

చిన్నగూడూరు, మే 20, ప్రభాతవార్త
మండలంలోని మేఘ్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నతేజ తండాకు చెందిన బానోత్ భాస్కర్ కూతురు పుట్టుకతో వికలాంగురాలు. చిన్నారి పడుతున్న ఇబ్బందిని చూసిన మాజీ వార్డు సభ్యుడు బాధావత్ సురేష్ సోసల్ మాద్యమం ద్వారా విషయం తెలియజేయగా స్పందించిన కురవి మండలానికి చెందిన యువకులు రఘు, ప్రశాంత్ రూ.5000 విలువ కలిగిన వీల్‌చైర్‌ను సోమవారం చిన్నారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు చిన్నారి బాధను అర్థం చేసుకొని వీల్‌చైర్ అందజేసినందున మా కుటుంబ వాట్సప్ గ్రూప్ సభ్యులకు, మాజీ వార్డు సభ్యుడు బాధావత్ సురేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# వస్తా కొండూరులో వరి ధాన్యాన్ని వేగవంతం చేయాల్సిందే

## సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరిన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*

వస్తా కొండూరు గ్రామంలో పేరుకపోయిన దాన్ని రాశులను తక్షణమే కొనుగోలు చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. సోమవారం అయిన గుండాల మండల వస్తా కొండూరు గ్రామంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రోజుల తరబడి ధాన్యం తూకాలకు నోచుకోకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ధాన్యం మొలకెత్తే ప్రమాదం దాపురించిన తమ గోడు పట్టించుకునే నాధుడే కరవయ్యారని పలువురు రైతులు జిల్లా జడ్పీ చైర్మన్ ముందు కన్నీళ్లపర్వతం అయ్యారు. తక్షణమే స్పందించిన జడ్పీ చైర్మన్ వస్తా కొండూరు కొనుగోలు కేంద్రంలో చోటుచేసుకుంటున్న ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతో పాటు చోటు చేసుకుంటన్న అవకతవకలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా కోరారు. ఈ గ్రామంలో సుమారుగా 30 లారీల ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి తెచ్చి నెలల తరబడి తూకాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్న పట్టించుకోవడం లేదంటూ జడ్పీ చైర్మన్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. దీనికి స్పందించిన కలెక్టర్ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని సకాలంలో తూకాలు వేయడం ఒక ఎత్తు అయితే తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేయలేక మరోవైపు అయితే పంపిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు సవాలక్ష కొరివిలు పెడుతున్నారని పలు వురు రైతులు జడ్పీ చైర్మన్‌కు వివరించగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



యాదాద్రి జిలాల్లోనే అత్యధికంగా గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో ధాన్యాన్ని తూకం వేయాల్సి న పరిస్థితి నెలకొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పట్టించుకోవడం లేదంటూ ఆయనే ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో రాజకీయ పక్షపాతం చూపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణ రెడ్డి, మండల పరిషత్ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్ రెడ్డి, నాయకులు పిట్టల పూర్ణచందర్, శ్రీనివాస్ రెడ్డి, రాగం సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లోని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడం వలన వర్షాలు పడి తీవ్రంగా రైతులు నష్టపోతున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా ఏ గ్రేడ్ రేటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయ్యాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎతుత్న ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చొక్కా రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వల్దాస్ రాజ్ కాళభైరవ, రాములు, భువనగిరి మండల అధ్యక్షుడు సురేష్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మానిక్యం రెడ్డి, పట్నం కిట్టు, దిలీప్, వెంకటేష్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే కృష్ణ హరే రామ నామార్చన

## ప్రసాద దాతలు గట్టు సదానందం పద్మ దంపతులు

*రాజాపేట ప్రభాతవార్త:*






గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసు పల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సోమయ్య, నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, కాసోజు బ్రహ్మచారి, రావి శంకర్, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆయల(మఠం) అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, చామకూర అరుణ, అమృత, శ్రీవాణి మణెమ్మ, అబ్బోజు రాధమ్మ, ఊట్కూరు మాధవి, మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్, భూమిక, కనిఇష్క భోగ లత, నారిశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. సిద్దిపేటకు చెందిన దాత గట్టు సదానందం పద్మావతి పుణ్య దంపతులు కిరణ్, స్వాతి కుటుంబ సభ్యులు ప్రసాద దాత ప్రసాదం అందజేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. వచ్చేవారం ఎడ్ల బాలలక్ష్మి, డాక్టర్ పుసునాల శివహరి, రమణలు ప్రసాదం అందజేయనున్నట్లు ప్రకటించారు.

# కిషన్ రెడ్డిని కలిసిన కంతుల శంకర్

*ఆలేరు,ప్రభాతవార్త:*



కేంద్ర మంత్రి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ ఆదివారం నాంపల్లి హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశం భాగంగా కిషన్ రెడ్డిని కలిశారు. ఈసం దర్భంగా ఆలేరు నియె ాజక ౕవర్గంలో ఎమ్మెల్సీ పట్టబ ౖద్రులు ఓటర్ల ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకుని బీజేపీ అభ్యర్ధి గుజ్జల హేమేందర్ రెడ్డి పట్టా బద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలికి పంపించేందుకు కృషి చేయాలని యువ మోర్చా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు.

# సుబ్బారి సత్తయ్య సేవలు చిరస్పర్నియం



*తుర్కపల్లి ప్రభాతవార్త:*

గ్రామీణ జిల్లా అధ్యక్షుడు సుబ్బారు సత్తయ్య చేసిన సేవలు చిరస్పరణీయమని సుశ్రుత గ్రా మీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చం దుపట్ల గ్రామానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య మామ అగు సుబ్బరి సత్తయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, వైద్యుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి, ఉపాధ్యక్షుడు కసిరబోయిన బాలయ్య, తొమ్మేటి అప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు మెటర్నరి ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలు చేయాలి

## డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోధ

*వలిగొండ ప్రభాతవార్త:*



జిల్లాలోని అన్ని ప్రైవేటు మెట్నరరీ ఆసుపత్రులలో మొదటి కాన్పులో తప్పని సరిగా నార్మల్ డెలవరీలు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద అన్నారు. డీఎంహెచ్ఓ ఆదేశానుసారం ప్రభుత్వ నిబంధనలను పాటించడానికి ఆసుపత్రులను తనిఖీ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రైవేటు మెటర్నరి ఆసుపత్రులలో ముఖ్యంగా ఆపరేషన్‌లు చేయాలని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు గుంజుతున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ప్రైవేటు ఆసుపత్రులలో మొదటి కాన్పులో నార్మల్ డెలివరీ చెపట్టాలని, పేషంట్ యొక్క కెశీటు తప్పని సరిగా నమోదు చేయాలని, మొదటగా నొటీసులు జారీ చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఆసుపత్రులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరిక్షలు చేపట్టినట్లయితే డాక్టర్ రామకృష్ణ, ఎంసీఈ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ సెక్షన్ అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయు పథకాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి

**-24వ తేది వరకు 27 మంది అధికారులు జిల్లాలోని ఘన్‌పూర్, రేగొండ, కాటారం, మహాదేవపూర్ మరియు భూపాలపల్లి మండలాల్లో పర్యటన..**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

అసిస్టెంట్ సెక్షన్ అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయు



పథకాలపై సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఐదు రోజుల పాటు జిల్లా పర్యటనకు విచ్చేసిన 27 మంది అసిస్టెంట్ సెక్షన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రసాయిలో ప్రజల జీవన విధానంపై చిట్టచివరి ఇంటిని కూడా పరిశీలించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సిబ్బంది విధులు ఇలా అన్ని రకాల అంశాలపై శాఖల వారీగా అవగాహన కల్పించుకోవాలని తెలిపారు. గ్రామస్థాయి పర్యటన భవిష్యత్ ఉద్యోగ జీవితానికి ఎంతో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాసేవలో మంచి ఉద్యోగులుగా రాణిస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆయన పేర్కొన్నారు. ఉత్తర రాష్ట్రాలకు తెలంగాణ



రాష్ట్రానికి చాలా వ్యత్యాసం ఉంటుందని గ్రామీణ ప్రాంతాలు అత్యధికంగా కలిగినటువంటి రాష్ట్రం కాబట్టి ప్రజల జీవన విదానంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ నెల 20వ తేది నుండి 24వ తేది వరక కేంద్ర ప్రభుత్వ అసిస్టెంట్ సెక్షన్ అధికారుల బృందం జిల్లాలో పర్యటిస్తుందని, పర్యటనలో భాగంగా గ్రామల్లో బస చేయాల్సి ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు రాకుండా పర్యవేక్షణ చేయాలని ఎంపిడిఓలకు సూచించారు. 27 మంది అధికారులు 5 రోజుల పాటు గన్‌పూర్ మండలంలోని చెల్పూర్, రేగిండ మండలంలోని కొడవటంచ, కాటారం మండలంలోని గంగారం, మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామాల్లో అధికారుల బృందం పర్యటించనుందని ఆయన తెలిపారు. అదే గ్రామాల్లో అధికారులు బస చేయాల్సి ఉంటుందని అందువల్ల సౌకర్యాలు కల్పనలో ఎలాంటి లోటు పాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. భౌగోళిక, సామాజిక, ఆర్థిక స్థితి గతులు, ప్రజల జీవన విధానం, పంటలు, ఎస్సి, ఎస్టి ఆవాసాలు వారి జీవన ప్రమాణాలు తదితర అంశాలను క్షుణ్ణంగా అధ్యాయనం చేయాలని అన్నారు. ఆయా గ్రామాల్లో అధికారులు పరిశీలించే అంశాలపై ఎంపిడిఓలు కార్యచరణ ప్రణాళికను అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ మేనేజర్ కుమారస్వామి, సిపిఓ శామ్యూల్, డిఆర్డిఓ నరేష్, ఆయా మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,మే20,ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించనున్న ఓట్ల లెక్కింపుకు సిబ్బందిని నియమించి వారికి అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన కంప్యూటర్‌లు, ప్రింటర్‌లు తదితర మెటీరియల్ సిద్ధం చేయాలన్నారు. లెక్కింపు హాల్లో బారికేడ్‌ల పనులు చేపట్టాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, పాత్రికేయుల కొరకు మీడియా సెంటర్, కౌంటింగ్ సిబ్బంది వాహనాల పార్కింగ్‌కు స్థలాన్ని పరిశీలించాలన్నారు. అదేవిధంగా మే 27న జరుగనున్న వరంగల్-ఖమ్మం -నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు జిల్లాలోని 34933ఓటర్లకు గాను 36పోలింగ్ స్టేషన్‌లలో మౌలిక సదుపాయాల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 58బ్యాలెట్ బాక్సులను పోలింగ్‌కు సిద్ధం చేయాలని, స్ట్రాంగ్‌రూం,



డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహరావు, డిప్యూటి సీఈవో నర్మద, మత్స్యశాఖ అధికారిణి నాగవాణి, డిఏఓ హరిప్రసాద్, సిపివో సుబ్బారావు, డిడి గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, ల్యాండ్ సర్వే అధికారి నర్సింహమూర్తి, ఎమ్మార్వోలు భగవాన్‌రెడ్డి, సైదులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్ కుమార్, మాస్టర్ ట్రైనర్‌లు రాములు, ప్రవీణ్, ఎన్నికల విభాగం సిబ్బంది గణేష్, సందీప్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మరుగుదొడ్లపై నివేదికలు అందజేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

పాఠశాలల్లో మరుగుదొడ్లపై నివేదికలు అందజేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని మినీ సమావేశపు హాలులో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం, మైనర్ మరమ్మతులు, మౌలిక సదుపాయాలు కల్పన తదితర అంశాలపై విద్యా, పంచాయితీరాజ్, డిఆర్డిఓ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 13 పాఠశాలలో మంచినీరు సౌకర్యాలు లేనట్లు గుర్తించామని, అలాగే 61 పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. రెండు పాఠశాలలో మైనర్ మరమ్మతులు చేపట్టాల్సి ఉందని ఆయన తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మాణానికి 42 మరుగుదొడ్లు అనుమతులు మంజూరు చేశామని, నెల రోజుల్లో మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్డి లేని పాఠశాలలు అంటూ ఉండొద్దని చాలా ప్రాధానమైన అంశమని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్ని పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉందో చెప్పాలని డిఈఓను అడుగగా సమాధానం చెప్పక



పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మరుగుదొడ్లు లేవన్న సమాచారం కూడా లేకపోతే ఎలా అని అసంతృప్తి వ్యక్తం చేశారు. క్షేత్రసాయిలో నిరంతర పర్యవేక్షణ జరగాలని ప్రతి రోజు డిఆర్డిఓ సిబ్బంది టీఏలు ఫీల్డ్ అసిస్టెంట్స్, పంచాయితి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్లు నిర్మాణానికి మంగళవారం వరకు డిజైన్లు అందజేయాలని పంచాయితీ రాజ్ ఈఈ కి సూచించారు. పాఠశాలలో మరుగుదొడ్లు ఎన్ని నిర్మించాల్సి ఉందో నివేదికలు అందజేయాలని డీఈఓ ను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోతే అందుకు బాద్యుడు డిఈఓ అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ నరేష్, డీఈఓ రామ్ కుమార్, పిఆర్ఈఈ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించారంటూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి నిరసన

**-ఆమెతో ఎవరూ మాట్లాడొదంటూ హుకుం జారీ చేసిన అధికారి**

*మహబూబాబాద్,మే20,ప్రభాతవార్త*



తనను కులం పేరుతో దూషించారంటూ జిల్లా డిఈవో కార్యాల యంలో మహిళ ఉద్యోగి గత 20రోజులుగా నిరసన వ్యక్తం చేస్తుంది. వివరాల్లోకి వెళితే జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని డిఈవో కార్యాలయంలో 2017నుండి ఔట్ సోర్సింగ్ విధానంలో అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పార్వతి అనే మహిళ ఉద్యోగి తనను గిరిజన మహిళనని హేలన చేస్తూన్నారని ఆరోపించింది. తన ఉద్యోగ రెన్యూవల్‌కు సంబందించిన ఫైల్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి తిరస్కరించారన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చెయాలంటూ వేడుకుంటుంది.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ**

*ములుగు, మే 20, ప్రభాతవార్త :*



మే 24 నుండి 31వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు అదనపు కలెక్టర్ పి. శ్రీజ అన్నారు. అదనపు కలెక్టర్ చాంబర్‌లో సోమవారం సంబందిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష రాసే సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, సకల సౌకర్యాలు కలిగించాలని ఆమె తెలిపారు. వైద్యం, సకాలంలో బస్సులు సౌకర్యం ఉండాలని, జిల్లాలో మొత్తం 782 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం, 255 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షలు రాస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు, ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరిండెంట్, ఒక డిపార్ట్‌మెంట్‌ల్ ఆఫీసర్, నియమించినట్లు తెలిపారు. మాల్ ప్రాక్టీసు ను అరికట్టేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మేకల రంజిత్, డిపిఆర్ఓ ఎండీ. రఫిక్, పోస్టల్ అసిస్టెంట్ ఎండీ. షారుక్ సోహెల్, టిఎస్ ఎన్పిడీసీఎల్ ఏఈ వెంకట్ రెడ్డి, ఎల్. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ డబ్బులు వెంటనే చెల్లించాలి

**అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ**

*ములుగు, మే 20, ప్రభాతవార్త :*



ఉపాధి హామీ కూలీలను సకాలంలో డబ్బులు చెల్లించాలని ములుగు అడిష నల్ కలెక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టర్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన ఉపాధి హామీ కూలీల సమీక్షా సమావేశంలో డిఆర్‌డిఏ శ్రీనివాస్ కుమార్ తో కలిసి సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనిలో కూలీల సంఖ్య పెంచాలని, దినసరి వేతనం 250 రూపాయలు చెల్లించే విధంగా చూడాలని తెలిపారు. పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని, అర్హత కలిగిన వారందరికీ పనులు కల్పించాలని సూచించారు. పనులు చేసే ప్రదేశంలో త్రాగునీరు తో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిడి వెంకటనారాయణ, ఎంపీడీఓలు, ఏపీఓలు, ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు